సంపుటం 11 సంచిక 283 రిజిస్టర్ హెచ్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

20-7-1958 ఆదివారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 8 పేజీలు 10 నయాపైసలు

ప్రభుత్వంచే సాలార్‌జంగ్ మ్యూజియం నిర్వహణ

కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం

హైదరాబాద్, జులై 19: సాలార్‌జంగ్ మ్యూజియంను తీసుకొని "జాతీయ మ్యూజియం"గా నిర్వహించాలనే భారత ప్రభుత్వ సూచనను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినది.

సాలార్‌జంగ్ మ్యూజియంను, అందలి కళావస్తువుల్ని హైదరాబాద్ నుండి తరలించని పరతుపై కేంద్ర సూచనను నేడు సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం ఆమోదించినది.

ఈ మ్యూజియంలో 200 గదులున్నవి. సాలార్‌జంగ్ పేలస్‌లో నున్న దీనిని [illegible] నిర్వహిస్తున్నది.

కుష్ఠు & బొల్లి

సరళ సవామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ మా చికిత్స అత్యద్భుత కుష్ఠురోగ నివారిణి. ధనికులకు, పేదలకు, మధ్య తరగతి వారికి అందుబాటులో వుండేటట్లు తయారుచేయబడినవి.

రెడ్డి అండ్ కో,

(రిజిస్టర్డు) స్థాపితం: 1920.

బ్రాంచి ఆఫీసు:- 35560, కింగ్స్‌వే, సికింద్రాబాదు.

H. O. గోపాలపురం (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

హిందీఉద్యమం విద్యాగంధంలేనివారి ఆధిపత్యకాంక్షకుసూచన

సుసంపన్నమైన చక్కని ఇంగ్లీషుభాషను ఎందుకు వదులుకోవాలని రాజాజీ ప్రశ్న

రాజాజీకి నల్లజండాల ప్రదర్శనలు

హైదరాబాద్, జులై 19

ఇంగ్లీషునే అధికార భాషగా నిలపాలని కోరే యూనియన్ భాషామహాసభలో ప్రసంగించడానికి మద్రాసునుండి విమానంలో యిక్కడికి వచ్చిన శ్రీ సి. రాజగోపాలాచారికి నేటి మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో సుమారు 200 మంది ప్రదర్శకులు నల్లజండాలుచూపి వెనుకకు పొండి" అని నినాదాలు చేశారు.

విమానంనుండి రాజాజీ, స్వరాజ్య పత్రికా సంపాదకుడు శ్రీ భాసా సుబ్బారావు దిగివచ్చేసరికి "రాజాజీ ముర్దాబాద్, "హిందీ మన జాతీయ భాష" అంటూ ప్రదర్శకులు నల్లజండాలు పట్టినినాదాలు చేశారు. వారు రాజాజీని చుట్టుముట్ట ప్రయత్నించగా పోలీసులు దూరంగా నెట్టివేశారు. రాజాజీ వారినుద్దేశించి ప్రసంగించగోరారు. కాని మూకనినాదాలు ఎడతెగకుండా సాగినవి.

రాజాజీ ఉంటున్న విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు యింటిముందు కూడా అట్టి ప్రదర్శనలు జరిగినవి.

అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య, అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు, యూనియన్ భాషామహాసభ ఆహ్వాన సంఘ సభ్యులు రాజాజీకి బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు. (యు.పి ఐ)

సంగీత నాటక అకాడమీ సాయం పొందిన కళాకారులు

హైదరాబాద్, జులై 19

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ తరపున నెలకు 25 రూపాయల చొప్పున ఉపకార వేతనం పొందిన కళాకారులు వీరు:

శ్రీయుతులు వాజపేయాజుల సుబ్బయ్య (ఉంగుటూరు), కడియాల రత్తయ్య (గుంటూరు), కాకుమాను వాగభూషణం, కందా రాఘవయ్య (తెనాలి), వారణాశి భద్రాద్రి (పిఠాపురం), పిన్నల్ల రామకృష్ణరావు (మొగలితుర్రు), కృత్తివెంటి సుబ్బారావు, పసుపులేటి అంజయ్య (పలూరు), రావిపూడి నాగులు (సంగడిగుంట), బాపూరావు(హైదరాబాద్).

[మా-వి]

భద్రతాసంఘంలో స్వీడన్ రష్యాతీర్మానాల ఓటమి

అమెరికా తీర్మానంపై రష్యావీటో: తిరిగి సోమవారం నాడు సమావేశం

న్యూయార్క్, జులై 19

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి మళ్ళీ సోమవారంనాడు సమావేశమౌతుంది. అప్పుడు జపాన్ కొత్త తీర్మానాన్ని ప్రతిపాదిస్తుంది.

ఈలోగా ఐక్యరాజ్యసమితి ప్రతినిధి కాబట్‌లాడ్జి మధ్యప్రాచ్య పరిస్థితిపై చర్చకు ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశం జరగాలని అమెరికా కోరగలదన్నారు. సోవియటు ప్రతినిధివర్గం కూడా ప్రస్తుత వివాదంపై భద్రతా సమితి నిర్ణయంతీసుకోజాలక పోతున్నందున జనరల్ అసెంబ్లీ సమావేశం జరగాలని అభ్యర్థించింది.

లెబనాన్‌నుండి అమెరికా సైన్యం, జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యం వెంటనే ఉపసంహరించుకోబడాలనే సోవియటు ప్రతిపాదన ఓడించబడింది. తీర్మానానికి అనుకూలంగా ఒక రష్యాయే ఓటుచేయగా 8 మంది వ్యతిరేకించారు. స్వీడన్ తటస్థంగా ఉంది.

లెబనాన్‌లోని అమెరికా సైనికుల స్థానే ఎక్కువగా అంతర్జాతీయ దళాల్ని పంపాలనే అమెరికా తీర్మానానికి అనుకూలంగా 9 మంది ఓటు చేశారు. కాని రష్యా దాన్ని వీటో చేసింది.

లెబనాన్‌లోని సమితి పరిశీలకుల్ని ఉపసంహరించుకోవాలనే స్వీడన్ తీర్మానాన్ని కూడా సమితి నిరాకరించింది ఆ తీర్మానాన్ని స్వీడన్, రష్యా మాత్రమే బలపరిచినవి.

శ్రీమన్నారాయణకు ఎ. ఐ. సి. సి. వీడ్కోలు

న్యూఢిల్లీ జులై 18

ఆరేండ్లపాటు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ప్లానింగ్ కమిషన్ సభ్యుడుగా చేరిన శ్రీమన్నారాయణకు ఎ. ఐ. సి. సి. కార్యాలయం నేడు వీడ్కోలు యిచ్చింది

ప్లానింగ్ కమిషన్‌లో ఆయనకు ఆహార, వ్యవసాయ శాఖ యివ్వబడింది.

ఈ వీడ్కోలు సభలో ప్రధాని నెహ్రూ, యితర కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, యితర కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెసుకు శ్రీమన్నారాయణ చేసిన సేవల్ని గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రభృతులు ప్రసంగించారు.

స్టీమర్ ప్రమాదంలో యిప్పటికి 26 మృతదేహాలు

బయటపడినవని వెల్లడి

కలకత్తా, జులై 18

రూపనారాయణ నదిలో మొన్న జరిగిన స్టీమర్ ప్రమాదంలో మునిగిపోయిన 100 మందిలో యింతవరకూ 26 గురి దేహాలు దొరికినవి. అందొక మధ్యవయస్కురాలైన స్త్రీ, రెండేండ్ల శిశువు మృతదేహాలున్నవి

ఆస్టీమర్‌లో అసలు 200 మంది ప్రయాణికులున్నారు. వారిలో 100 మంది జాడ తెలియలేదు

ఇంగ్లీషువల్ల ఆనుకూల్యం, సౌలభ్యం, ఔదార్యం ప్రకటిత మౌతాయని వివరణ

అధికార భాషాసదస్సులో ప్రసంగం

(మా.వి) హైదరాబాద్, జులై 19

"హిందీ భాషను అధికార భాష కావించాలని వాదించేవారు నడిపేఉద్యమం దేశాన్ని పాలించాలన్న కాంక్షతో విద్యాగంధం లేనివారు నడిపే ఉద్యమమన్నమాట. ఇంగ్లీషు నేర్చినవారు ఒక్కశాతమే ఉన్నారు, హిందీ నేర్చినవారు 40 శాతం ఉన్నారని లెక్కలుచూపడంలో అర్థంలేదు. హిందీ నేర్చిన 40 శాతం ప్రజలు ఉత్తరాది నాలుగు రాష్ట్రాలలోనివారు. వారిలో విద్యాధికులు చదువు రానివారు కూడా ఉన్నారు. కాని ఇంగ్లీషు నేర్చినవారు దేశమంతటాఉండి విద్యాధికులై నిజానికి పరిపాలనను నిర్వహిస్తున్నారు" అని శ్రీమాన్ సి. రాజగోపాలాచారి ఈవేళ అధికార భాషా సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

ఈవేళ బషీర్‌బాగ్‌లోని లేడీహైదరీ క్లబ్‌లో శ్రీ లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన అధికార భాషాసదస్సు ప్రారంభమయింది. సభకు అత్యధికముగా జనంవచ్చారు. హాలు చాలక వందలాది ప్రజలు క్లబ్ ఆవరణలోగల లాన్స్‌లో నిల్చుండి ఉపన్యాసాలు విన్నారు. ఈ సదస్సుకు వ్యతిరేకంగా హిందీ అధికారభాష కావాలనేవారి ప్రచారం, విమానాశ్రయంలో రాజాజీకి నల్లజండాల ప్రదర్శనం మున్నగు వాటిదృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుబందోబస్తు కూడా చేయబడింది.

మొగలాయీ హిందీ

శ్రీమాన్ రాజాజీ తన ప్రసంగములో హిందీఅంటే తనకు యెంతమాత్రం ప్రాతికూల్యంలేదనీ, కాని పరిపాలనా వ్యవహారాలకుచెంది ఆఫీసులలోకి ఆ భాష ప్రవేశించరాదనీ అన్నారు. బజార్లలో, సినిమాల్లో సంగీత సాహిత్యాలలో హిందీ భాష అభివృద్ధికి వస్తే ఏమీఅభ్యంతరంలేదనీ అధికార భాషగా ఉంచదలుస్తున్న హిందీ మొగలాయి హిందీ కాబట్టి దాని అనుసరణ వలన దేశం మళ్ళీ కొన్ని శతాబ్దులు వెనక్కునడిచినట్లవుతుందనీ రాజాజీ అన్నారు.

ఐక్యత శతుర్విధ ప్రసాదమే

దేశ సమైక్యతకోసం హిందీని అధికార భాష కావించాలన్న వాదన ఉంది. నిజంగాఆలోచిస్తే మనదేశసమైక్యత బ్రిటిష్‌వారి ప్రసాదమే, బ్రిటిష్‌వారు మప్పిన ఇంగ్లీషుభాష- సాహిత్యాల ద్వారా దేశైక్యత లభించింది. వారి పరిపాలనా విధానము ద్వారా ఐక్యత సాధించుకున్నాం. కాగా హిందీని ప్రవేశపెట్టడమంటే దేశైక్యతను భగ్నంచేయడమే అని రాజాజీ అన్నారు

ఎందుకు వదులుకోవాలి?

పరాయి భాష కాబట్టి ఇంగ్లీషును వదులుకోవాలన్న వాదనలో బలం లేదంటూ రాజాజీ బ్రిటిష్‌వారు వారి ప్రయోజనాల నిమిత్తమే వేసిన రైలు చార్లను మనం పీకివేయనప్పుడు, వారి టెలిఫోన్, టెలిగ్రాఫ్ కార్యాలను మనం తొలగించి వేయనప్పుడు వారి భాషను- విద్యను ఎందుకు వదలుకోవాలి అని ప్రశ్నించారు. రెండేళ్లుకష్టపడి సిగరెట్ త్రాగడం నేర్చితే ఆ సిగరెట్ మానడానికే గడిచిపోతుంది. చక్కనిభాష సాహిత్యంగల ఇంగ్లీషు- ఎందుకైతేనేం- 150 సంవత్సరాలు కష్టపడి నేర్చాం. సిగరెట్‌వంటి దురభ్యాసం వదలడానికే ఒప్పుకోని మనం చక్కని భాషను వదులుకోవాల్సిన అవసరమేమిటి అని ఆయన వాదించారు. బ్రిటిష్ వాతావరణం- పరిపాలన తొట్టిలోని నీళ్లవంటివి. ఇంగ్లీషు భాష మంచి పరిపుష్టమైన శిశువు వంటిది స్నానం చేయించిన తర్వాత నీళ్లను పారబోస్తామే కాని శిశువును కూడా పారవెయ్యంకదా అని రాజాజీ తన వాదనను ఉపమానాలతో బలపరిచారు.

ఇప్పటికీ ఇండియా కామన్వెల్తులోనే ఉంది. ఏ ఔదార్యంవల్ల ఆ నిర్ణయం అమలు జరిగిందో అదే ఔదార్యంకన్న మిన్న అయిన అవసరము, అనుకూల్యము, సౌలభ్యముల దృష్ట్యా ఇంగ్లీషు భాషను అధికారభాషగా ఉంచాలని కోరడంలో పొరబాటు లేదని శ్రీమాన్ రాజాజీ అన్నారు.

క్రమేపీ రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషలను వాడవచ్చునేగాని కేంద్ర వ్యవహారాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలను ఇంగ్లీషే శాశ్వతంగా ఉంచబడాలని రాజాజీ అభిప్రాయం ప్రకటించారు.

రాజాజీకి వ్యతిరేకంగా విమానాశ్రయంలోను విద్యామంత్రి బసవద్దజరిగిన ప్రదర్శనలేకాక లేడీ హైదరీ క్లబ్‌ముందుకూడా కొద్దిపాటి ప్రదర్శనలు జరిగాయి సోషలిస్టు వలంటీర్లు పాతికమంది అధికారభాషా సదస్సు నిర్వాహకులను పాల్గొన్నవారిని దేశద్రోహులుగా చిత్రిస్తూ నినాదాలు చేశారు.

వ్యతిరేక ప్రదర్శనలు

రాజాజీ తన ప్రసంగంలో యీవ్యతిరేక ప్రదర్శనల్ని గురించికూడా ప్రస్తావించారు. వ్యతిరేకతలేదని తానను కోడంలేదనీ ఉన్నదని తెలుసు కనుకనే ఇంగ్లీషుకోసం ఇంతగా ప్రకటించాల్సి వస్తున్నదనీ ఆయన అన్నారు. కాని ప్రదర్శనలు నల్లజండాలుచూపడంవల్లనే హిందీ ఉద్యమవాదులు బలంతానికి పాల్పడదలిచారనీ ఉద్రిక్తులవుతున్నారనీ తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఇటువంటిపనుల్లో ఉద్దేశాలకుపోయి లాభం ఉండదనీ బలప్రయోగాలకన్న మేధాకృషి అవసరమనీ సహేతుకంగా ప్రవర్తించాలనీ అయనహితవు గరిపారు.

రాజాజీ ప్రసంగిస్తున్నప్పుడు, ఇతర ప్రసంగాలప్పుడు కూడా సదస్సుహాలులో కొంత గందరగోళం బయలుదేరింది కాని వెంటనే అది ఉపన్యాసకుల చాకచక్యంవల్ల చల్లారిపోయింది.

ప్రదర్శనలకు తాను లొంగననీ తన రాజకీయ జీవితమంతా ప్రదర్శనల్ని ఎదుర్కోడంతోను కార్లమీద రాళ్ళుపడుతున్నా లెక్కచేయకుండా నడువడంతోనే గడిచిందని రాజాజీ ప్రస్తావించారు.

గట్టివాదన అవసరం

తనకుముందు మాట్లాడిన వారి ప్రసంగాల్లో హిందీ ఉద్యమంపట్లగల తీవ్రమైన రిమార్కుల్ని ప్రస్తావించి రాజాజీ యిది ప్రజాస్వామ్య యుగమనీ ప్రజాస్వామ్యంలో "మెమ్మెమ్మె" అంటే లాభం ఉండదనీ గట్టిగానే మాట్లాడాలనీ అన్నారు.

హైదరాబాద్‌లో ఉర్దూ భాషలో శాస్త్రీయపదజాలం సృష్టించాలని ఎంతో కష్టపడి విజయం పొందలేకపోయారు. హిందీభాష విషయంలోనూ అంతే అవుతుంది. విశ్వవిద్యాలయాలేవీ కూడా హిందీకి సుముఖముగా లేవు. హిందీ ఉద్యమంవల్లనే ఇంగ్లీషు స్థాయి విజ్ఞానరంగంలోపడిపోతున్నదని చెప్పవచ్చు. అసలాలోచిస్తే ఇంగ్లీషు నేర్చిన అధికారులు ఉద్యోగులే మంత్రులకు అన్నీతయారు చేసిపెడుతుంటారు. శాసన సభ్యులకు విద్యాగంధం ఉండాల్సిన అవసరం లేదుగాని అధికారులకు లేకపోతే పని జరగదు. రష్యా వైపాల్లో ఇంగ్లీషు లేకుండా గడవడం లేదా అని ప్రశ్నించుతున్నారు నిజమే. కాని మన దేశములోవలె 150 సంవత్సరాలు రష్యా వైనాలు ఇంగ్లీషు పాలనలో లేవు. పరాయిపాలనే లేకు కనుక అక్కడ పరాయిభాష పెరగలేదు. కాని మన దేశంలో రాజకీయాల్లో పరిపాలనలో ఇంగ్లీషు నరనరానాప్రాకింది. ఇప్పుడు దాన్ని తొలగించడం ప్రమాదకరం అని రాజాజీ వాదించారు.

రాజాజీ హిందీ వ్యతిరేకి కారు

మంత్రి శ్రీ వి.బి. రాజు వివరణ

హైదరాబాద్, జులై 19

ఇష్టం లేకపోయినా బలవంతాన హిందీని రుద్దడం గాని, తొందరపడి ఇంగ్లీషును తొలగించడంగాని కూడదని ఈ సాయంత్రం కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో దక్షిణభారత హిందీ ప్రచారసభ ప్రమాణపత్ర వితరణోత్సవంలో పాల్గొంటూ ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజు అన్నారు. హిందీప్రచారసభ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ అధ్యక్షత వహించారు.

స్వతంత్ర జాతికి సొంతభాష అవసరమే. హిందీని ప్రవేశపెట్టేముందు దాన్ని సుసంపన్నం చేయాలి. రాజాజీని హిందీ వ్యతిరేకి అనుకోడం పొరబాటు, దక్షిణాదిన హిందీవ్యాప్తికాయన ఎంతో పనిచేశారు. ఈనాడుఅధికార భాషకాగల యోగ్యత హిందీకి రాలేదు గనుకనే రాజాజీ హిందీవద్దంటున్నారు అని శ్రీ వి.బి. రాజు పేర్కొన్నారు.

అన్ని భాషలకు దేవ నాగరి లిపిని ఆయన సూచించారు.

తక్షణమే అధినాయక సమావేశం జరగాలి

ఇండియాతోపాటు హామర్షెల్డు కూడా పాల్గొనాలని కృశ్చేవ్ నూత్న ప్రతిపాదన

మాస్కో, జులై 19

రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇండియా దేశాల అధినాయకుల తక్షణ సమావేశం జెనీవాలోగాని, వాషింగ్టన్‌లోగాని మరే రాజధానిలోనైనా సరే ఏర్పాటు చేయాల్సిందిగా సోవియట్ యూనియన్ అభ్యర్థిస్తూ ఒక ప్రకటన చేసింది. కృశ్చేవ్ యీ ప్రతిపాదన గల లేఖలను నేడు ఆయా దేశాల నాయకులకు పంపాడు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్ షెల్డు కూడా ఈ అధినాయక సమావేశంలో పాల్గొనాలని కృశ్చేవ్ సూచించాడు.

చరిత్రలో అత్యంత నిర్ణయాత్మక పరిస్థితులకులోనవుతున్న ప్రపంచవ్యవహారాలపట్ల సహేతుకము సమాలోచితమునయిన చర్యలు తీసుకోకపోతే సర్వనాశనం తప్పదని కృశ్చేవ్ తన లేఖలో పేర్కొన్నాడు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ భాగంగా ఇరాక్

అఖిల అరబ్ సమాఖ్య తమధ్యేయమని ఇరాక్ ప్రజానాయకుని ప్రకటన

ఉభయ రక్షణశాఖల లీనీకరణ

డెమాస్కస్, జులై 19

ప్రెసిడెంట్ నాసిర్ అధ్యక్షతన ఏర్పడిన ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో ఒకభాగంగా ఇరాక్ చేరగలదని ఇరాక్ ప్రజానాయకుడు రషీద్ అలీకోలనీ ప్రకటించినట్లు నేడు అల్ ఫైహా పత్రిక వ్రాసింది.

ఐక్య అరబ్‌రిపబ్లిక్‌తో కలిసి రక్షణ వ్యవహారాలు నిర్వహించేందుకు ఉభయదేశాల రక్షణ శాఖల లీనీకరణకు నిర్ణయం జరిగినట్లు ఒకసంయుక్తప్రకటన డెమాస్కస్ రేడియోనుండి వెల్వడింది కూడా.

ఇరాక్ విప్లవం అంటే అన్నిఅరబ్ దేశాల్లోనూ సామ్రాజ్యవాదశక్తుల దురాక్రమణ పూర్వక ఒప్పందాలను మట్టుపెట్టడమేనని బాగ్దాద్ ఒప్పందం, ఐసెన్ హోవర్ సిద్ధాంతం యిందుతో భగ్నపరచడమేనని కూడా రషీద్ అన్నారు.

ఇరాక్ ప్రధాని ఖాసిం తన నాయకత్వాన జరిగిన విప్లవం సామ్రాజ్యవాద దేశాల ఏజంట్లను అనిసీతిని, అభివృద్ధి నిరోధకతను తొలగించడానికి ఉద్దేశించినదేనని ఒక ప్రకటనచేసినట్లు కైరో రేడియో ప్రకటించింది అవినీతికి పాత్రులైనవారంతా జైలుదిలుగా ఉన్నారనీ వారిని విచారిస్తామనీ ఉపప్రధాని జనరల్ అబ్దుల్లా సలాం ప్రకటించాడట కూడా

జనరల్ అబ్దుల్లా సలాం ఆరిఫ్ యీవేళ డెమాస్కస్ వచ్చాడు. ఆతడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇరాక్ విప్లవం ఆంతరంగిక సమస్యనీ రష్యాగాని ఐక్యఅరబ్ రిపబ్లిక్‌గా నడిపినది కాదనీ ప్రకటించాడు. ప్రపంచానికి తమకూ పూర్తి ప్రయోజనకరముగా తమ ప్రభుత్వం నూతన విధానాన్ని నిర్వహించగలదని ఆతడన్నాడు క్రమేపీ అరబ్ రాజ్యాలన్నీ విముక్తమైన అఖిల అరబ్ సమాఖ్య మాధ్యేయం అని ఆతడు ప్రకటించాడు.

కొరియన్ దళాలకు హెచ్చరిక

కొరియాలో యుద్ధవిరమణ రేఖను కాచిఉంటున్న 20 దక్షిణ కొరియన్ డివిజన్లకు అవసరానికి అందుకోడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిక చేసినట్లు సియోల్‌నుండి వార్త అందింది. మధ్యప్రాచ్య పరిస్థితిదృష్ట్యా యీ హెచ్చరిక ఇవ్వబడిందట.

లిబియాలో విప్లవం రాగలదా?

లిబియారాజు ఇడిస్ ఎల్ సెనూసీని పదవీచ్యుతుని చేసేందుకు విప్లవం రాగలదన్న అనుమానంతో ముందు జాగ్రత్తలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం లిబియాకు సేనల్ని పంపించడానికి నిశ్చయించింది లిబియా ప్రభుత్వపు లాంఛనప్రాయ అనుమతిపొంది నేడే దళాలు బయలుదేరగలవట బ్రిటిష్ లిబియన్ ఒప్పందం ప్రకారం యీ అవకాశం ఉంది.

మధ్యప్రాచ్యంలో తమ బలాలను అధికంచేస్తూ నేడు కూడా అమెరికా ప్రకటనలు లెబనాన్ జోర్డాన్‌లకు సేనల్ని పంపించాయి.

నేడు డెమాస్కస్‌లో సిరియన్ అధికారులు, ఇరాక్ మంత్రులతో ప్రెసిడెంటు నాసిర్ చర్చలు జరిపినట్లు కైరో వార్త.

బగ్దాద్ ఒప్పందపు దేశాలకుచెందిన ఆయుధాగారాలన్నింటిని, మాబన్యాలోని బ్రిటిష్ విమాన స్థావరాన్ని ఇరాక్ ప్రభుత్వం స్వాధీనపరచుకున్నదని మాస్కోనుండి వెల్లడింపబడింది హైజల్ రాజు భవనాలన్నీ ప్రభుత్వం వశం చేసుకుంది.

ఇజ్రాయిల్ జాగ్రత్తలు

ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇజ్రాయిల్ సిరియా సరిహద్దులలో తమ దళాలను జాగ్రత్త నిమిత్తం నిలుపుతున్నదని కెయిరోనుండి తెలిసింది.

అమెరికా హెచ్చరిక

ప్రెసిడెంట్ నాసిర్ మాస్కోవెళ్ళి నికిటా కృశ్చేవ్‌తో సంప్రతించిన సమ

(చివరసేజీ అఖరికాలం చూడుడు)

భాషగా ఇంగ్లీషు

అన్ని భాషల కంటె మెరుగైనదని యూనియను భాషా సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ శ్రీ కోదండరావు

హైదరాబాద్, జులై 19

నేటి సాయింత్రం లేడీహైదరీ క్లబ్‌లో ప్రారంభమైన యూనియన్ భాషాసమ్మేళనానికి అధ్యక్షత వహిస్తూ ప్రాథమిక, సెకండరీ, విశ్వవిద్యాలయ దశలలోనూ, పరిశోధనా సంస్థల లోనూ ఆంగ్లాన్ని అభ్యసిస్తుండగా దానిని అధికార భాషగా నిలవకపోవడం శోచనీయమని శ్రీ లక్కరాజు సుబ్బారావు అన్నారు. ఇంగ్లీషు లేకుంటే ఇండియా యింతగా పురోగమించేది కాదన్నారు.

ఇంగ్లీషుకు వ్యతిరేకమైన వైఖరి నినాదాత్మకమైనది మాత్రమేనని ఆయనన్నారు. హిందీతర ప్రాంతాలలో హిందీ చదివిన వారికంటె ఇంగ్లీషు అభ్యసించిన వారిసంఖ్యయే ఎక్కువని ఆయనన్నారు.

కళాశాలలలో బోధనా భాషగా ఇంగ్లీషుకున్న సౌకర్యాలుహిందీకిగాని మరే భారతీయ భాషకుగానిలేవని ఆయనన్నారు.

శ్రీకోదండరావు ప్రసంగం

శ్రీ పి. కోదండరావు సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఉన్నత విద్య, పరిపాలనా ఒకే భాషలో నిర్వహించబడటం వాంఛనీయమన్నారు. అట్టి భాషను ఎన్నుకోవడానికి మంకుపట్టులు కూడవు. మార్పు ప్రస్తుత పరిస్థితంటె మెరుగుగా ఉండాలి, ఇంగ్లీషే దానికి తగినభాష.

ఎన్నో భాషలు, లిపులనుగాక తక్కువ భాషల్ని పరిపూర్ణంగా అభ్యసించడం మంచిది. అయితే ప్రాంతీయ భాష, ఇంగ్లీషును పిల్లలు నేర్చుకోడం చాల తేలికవుతుంది. ఇంగ్లీషుజాతీయ, అంతర్జాతీయ అవసరాల్ని తీర్చుతుంది.

హిందీయేతర ప్రాంతాల నుండి కూడ ఆచార్యాన్ని నేకరించే భారత ప్రభుత్వం హిందీవ్యాప్తికి ధనవ్యయం చేయడం అవాంఛనీయం. ఇంగ్లీషు వ్యాప్తికి ఖర్చుచేయడం ప్రయోజనకరం.

స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. రంగాచార్ ప్రతినిధులకు స్వాగతమిస్తూ చారిత్రిక కారణాల వలన ఇంగ్లీషు మనతో ఉండిపోవడానికి వచ్చిందన్నారు.

పరిపాలనా, బోధనా

తనసరిహద్దులలోనిప్రాంతాలలో దురాక్రమణనురష్యాసహించదు

శాంతి భద్రతల దృష్ట్యా అవసరమైన చర్యల్ని గైకొనగలదని హెచ్చరిస్తూ సోవియట్ ప్రకటన

మాస్కో, జులై 19

సోవియట్ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనను విడుదలచేస్తూ తన సరిహద్దులలోగల ప్రాంతాలలో జరిగే దురాక్రమణ చర్యలపట్ల ఏమీపట్టనట్లు తాము కూర్చుండలేమని ఉద్ఘాటించినది.

లెబనాన్‌లో అమెరికా దళాల ప్రవేశాన్ని విమర్శించే జూలై 16వ తేదీ ప్రకటనను లోలిన ఈ ప్రకటనలో తన సరిహద్దులలోని దేశాలలో దురాక్రమణ జరుగుతుంటే సోవియటు రష్యా చూస్తూ ఊరుకొనలేదని పేర్కొనబడింది. తన శాంతి భద్రతల దృష్ట్యా అవసరమైన చర్యల్ని గైకొనగలదని పేర్కొనబడింది.

జోర్డాన్‌లో మిలటరీ జోక్యం ఆకయంవిముక్తికై జరుగుతున్న జోర్డాన్ జాతీయ సమరాన్ని అణచి వేయడానికేగాక ఆ దేశంలో బ్రిటిష్ మిలటరీ స్థానాన్ని పునః ప్రవేశపెట్టి లెబనాన్‌ను ప్రస్తుతం అమెరికా దళాలు ఆక్రమించుకొన్నట్లే ఇరాక్‌ను తిరిగి ఆక్రమించుకోవడమని మ్యాక్మిలన్ ప్రకటనల వలన తెలుస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈజిప్టులో పైరిక జోక్యం కల్గించుకొని తిరోగమించిన బ్రిటన్ వలస రాజ్యాల యుగం పోయినదని గమనించాలని ఆ ప్రకటన కోరుతున్నది.

ప్రపంచ యువజన అసెంబ్లీ మహాసభ

ఆగస్టు 3 వ తేదీన నెహ్రూచే న్యూఢిల్లీలో ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ జులై 19

ఆగస్టు 3 వ తేదీన న్యూఢిల్లీవిజ్ఞాన భవనంలో జరుగనున్న ప్రపంచ యువజన అసెంబ్లీ తృతీయ మహాసభకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవము చేస్తారు సుమారు 75 దేశాల నుండి పరిశీలకులు, డెలిగేట్లు 451 మంది వచ్చి 17రోజులబాటు జరిగేఈమహాసభలో పాల్గొంటారనిఆశించబడుతున్నది.

ఐక్యరాజ్య సమితి, యునెస్కో, ప్రపంచ కార్మిక సంస్థ మున్నగు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడ అందులో పాల్గొంటారు.

"యువజనులు, వారి అభివృద్ధి, కొత్త శక్తులు కొత్త భావాలు" అనే అంశంపై చర్చ జరుగుతుంది. మొదటి మూడురోజులలోవివిధ రకాలనాగరికతల ప్రత్యేక సర్వేకువినియోగించబడునుఆగస్టు 4 వ తేదీన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రతినిధులకు విందు చేస్తారు.

పాల్వంచలో పబ్లిక్ లెబిభోజ్ ఆఫీసు

హైదరాబాద్, జులై 19

ఖమ్మంజిల్లా పాల్వంచలో ఒక పబ్లిక్ కాల్ ఆఫీసు తెరువబడిందని తంతితపాలా శాఖ ప్రకటించినది.

'న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను' హైస్కూలు విద్యార్థుల గోష్ఠి

భారతీయ విద్యార్థి ప్రతినిధిని పంపాలని ఆహ్వానం

న్యూఢిల్లీ, జులై 19

1959 జనవరినుంచి మార్చి వరకూ న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను నిర్వహించే హైస్కూలు విద్యార్థుల గోష్ఠిలో పాల్గొనడానికి భారతదేశం తరఫున ఒక విద్యార్థినిగాని విద్యార్థినిని గాని పంపుమనిలోగడ సంవత్సరాలలో వలెనే ఈ సంవత్సరం కూడా భారత దేశానికి ఆహ్వానం వచ్చింది. అనేక దేశాలకు చెందిన విద్యార్థి ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొనగలరు.

ఎంచుకోబడిన అభ్యర్థికి రాకపోకల సౌకర్యాలు కల్పించబడతాయి. అమెరికాలో వుండే మూడు నెలలలోను (1959 జనవరినుంచి మార్చి వరకూ) న్యూయార్కు నగరంలోని హైస్కూలు విద్యార్థుల ఇళ్ళలో అతిథిగా వుండి, వారితోబాటు అక్కడి హైస్కూళ్ళతో తరగతులకు హాజరై, విద్యార్థుల కార్యకలాపాలలో పాల్గొంటారు.

భారత ప్రభుత్వం ఈ ఆహ్వానాన్ని అంగీకరించి ఒక విద్యార్థి ప్రతినిధిని ఎన్నిక చేయడానికి నిర్ణయించింది. ఈ సందర్భంలో 1958 ఆగస్టు 4 వ తేదీన ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ దేశవ్యాప్తంగా ఆంగ్ల వ్యాస రచన పోటీ జరుపబడుతుంది.

ఈ పోటీ నిబంధనలు యీ దిగువ పుదాహరించబడ్డాయి.

1. 1959 జనవరికి ముందు 16 సంవత్సరాలునిండి, 1959 జూన్ 30 నాటికి 19 సంవత్సరాలు పూర్తికాని బాలబాలికలకు మాత్రం యీ పోటీ పరిమితం చేయబడింది.

2. వ్యాసం ఏ విషయాన్ని గురించి వ్రాయవలసిన పున్నదీ పోటీ సమయంలో ప్రకటించబడుతుంది.

3. జన్మతః భారతపౌరసత్వంగలిగి భారత ప్రభుత్వంచేత పరిగణనపొందిన స్కూళ్లు, కళాశాలలు లేక ప్రభుత్వ పథకం, నిధి పొందుతున్న విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు మాత్రం యీ పోటీకి అర్హులు.

4. అభ్యర్థి ప్రాథమిక నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు చేస్తాయి. అంతిమ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం చేస్తుంది.

నిర్ణీత కాలంలో వివిధ కేంద్రాలలో ఈ వ్యాస రచన పోటీ నిర్వహణకు ఏర్పాట్లు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను, విశ్వవిద్యాలయాలను భారత ప్రభుత్వం కోరింది. ఈ పోటీ వివరాలు తెలుసుకోదల్చిన వారు తమ ప్రాంతంలోని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరునుంచి గాని జిల్లా స్కూళ్ళ ఇన్‌స్పెక్టరునుంచిగాని తెలుసుకోవచ్చును.

హైద్రాబాదుకు రాక

17వ మే 1958

డాక్టర్. ఎస్. ఎం. లుఖ్మాన్ గారు నేత్రపరీక్ష నిపుణులు ఒక నెలకు పూర్వము తన కార్యక్రమముపై కలకత్తా, బొంబాయి పోయియుండిరి. తిరిగి 13వ మే 1958 తేది మంగళవారము విచ్చేసినారు. కావున అవసరము కలవారు తమ కంటి పరీక్షకై వీరి రెండు బోరూంలు నిజాంషాహీ రోడు ఫోన్ నెం. 5141 మరియు సుల్తాన్ బజార్ ఫోన్ నెం. 5277 దోరాయిదా ప్రకారము మాట్లాడి కలవవచ్చును. సంప్రదించుటకు గాను ముందు మేనేజరుగారలతో సంప్రదించి సమయము నిర్ణయించుకొనగలరు.

ఇట్లు
మేనేజరు

ప్రకటన

గర్బీ హైద్రాబాదు తాలూకా, గందంగుడ గ్రామంయొక్క సర్వేనం 82-83-88-89-90లుగల భూములను కుడితిపూడి సుబ్బారావు కుడితిపూడి కస్తూరిబాయి పేర్లుగల మేము టి. యల్లారావు, లింగాల లక్ష్మయ్య పాశం ముత్తయ్యల నుండి విక్రయము పొందుచున్నాము. కనుక ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలైన పై సర్వే నెంబరుగల భూమినిగురించి యున్నచో 29-7-58 లోపుగా ఈదిగువ ఇచ్చిన పత్రాకు తెలియపర్చవలెను.

కుడితిపూడి సుబ్బారావు
C/o కె. యస్. మహేంద్రసింగ్
567- ముక్తియార్ గంజ్,
హైద్రాబాద్.

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ చవితి
ప. 8-47 పూర్వ రా 11-47
ఉ వ. 8-50 మొ; 10 20 వరకు.
(శాలివాహన శకము: 29-4-1880)
1958 జూలై 20 ఆదివారము.

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ పంచమి
ప. 1-25 ఉప రా. 10-18
ఉ వ. 6-21 మొ; 8-1 వరకు.
(శాలివాహన శకము: 80-4-1880)
1958 జూలై 21 సోమవారము.

మన ఆలయములు

మన దేవాలయములకు మనము నూతన రూపము నివ్వవలెను. అప్పుడే అవి స్థిరంగా నిల్వగలవు. పారమార్థిక సామ్యం మనకు అంగీకారమైనది. దానికి గాను సాధకులం కాగలం. దీనికి ఆర్థికసామ్యాన్ని జోడించుకోవలెను. కుల, మత భేదాలవంటి స్వల్ప వైషమ్యాలుఆర్థికసామ్యం వల్లనే అంతరిస్తాయి. గ్రామీణులు గ్రామాలయములో ఆరాధిస్తారు. ఆర్థికసామ్యాన్ని సాధిస్తే ధర్మానికి పరిశుద్ధమైన రూపం వస్తుంది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూలై 20

ఆదివారము

తెలంగాణ అభివృద్ధి

(2)

తెలంగాణ అభివృద్ధి అవసరాలను గూర్చి నిన్నటి సంపాదకీయములో ఉద్ఘాటించియున్నాము. పెద్దలైనవారిని కొందరిని కొన్ని ముఖ్య స్థానాలలో అలంకరించి, ప్రపంచానికి యీ సంగతిని చాటుచు సిమెంటురోడ్ల మీద ఆశీర్వచనాలను పొందినంత మాత్రాన తెలంగాణ సమస్యలు పరిష్కారము కాజాలవు. వివిధ రంగాలలో నిర్మాణాత్మకమైన కృషిని సక్రమపద్ధతిని జరుపుటవలననే యీ అభివృద్ధి సాధ్యము కాగలదు. ఈ కృషి జరుగకపోయినచో ఇప్పటివరకే చెలరేగియున్న అసంతృప్తి మరింత తీవ్రతరము కాగలదని బాధ్యతగలవారు గుర్తించవలసియుండును. శూన్య హస్తాలతోకూడిన శుష్కప్రియాల వలన ప్రయోజనము కలుగజాలదు.

మా స్వకీయ విలేఖరి తెలంగాణలోని వివిధ జిల్లాలలో పర్యటించి, యీ ప్రాంతాల పరిస్థితిని గూర్చి ప్రకటించిన ఒక సమీక్షను నాలుగురోజులక్రింద మా పత్రికలలో ప్రకటించియున్నాము. ఈ విలేఖరిసమీక్ష తెలంగాణలోని వెనుకబడిన పరిస్థితియొక్క చిత్రమును స్థాలీపులాకన్యాయముగా చూపించుచున్నది. ఈ సమీక్షను దృష్టిలోనుంచుకొని గడచిన కొన్ని సంవత్సరాలలో కర్నూలు, తిరుపతి, అనంతపురము మొదలైన ప్రాంతాలలో జరిగిన అభివృద్ధిని తెలంగాణలోని అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణతో పోల్చినప్పుడు తెలంగాణ పరిస్థితి యెంత అసంతృప్తికరముగా నున్నదో స్పష్టముకాగలదు.

ఈమధ్య జరిగిన ఒకానొకసభలో తెలంగాణ అభివృద్ధిపట్ల నిర్లక్ష్యము జరిగినచో తమ ఉన్నత పదవికి రాజీనామా యీయగలమని పెద్దలైనవారొకరు తెలిపినారు. ఈ మహాశయులు యథార్థపరిస్థితిని ఒకమారు అవలోకించుట మిక్కిలి అవసరము.

తెలంగాణలో పర్యటించిన మా విలేఖరి రెండవ ప్రణాళికలోని మూడు సంవత్సరాలలో ధనవ్యయమే కాని పనులు మాత్రము సక్రమముగా జరుగలేదని తెలిపినారు; విద్యా, వైద్య సౌకర్యాలు చాల అసంతృప్తికరముగా నున్నవని వెల్లడిచేసినారు. కొన్ని శాఖలకు కేటాయించిన డబ్బును ఖర్చుకూడ చేయలేదను సత్యము గమనించదగి యున్నది. విద్యాసంస్థలలో ప్రవేశము దొరకని విద్యార్థుల నిదర్శనాలను మా విలేఖరి పేర్కొనియున్నారు. దవాఖానాలులేని అసంఖ్యాకమైన గ్రామాల పరిస్థితినిగూర్చి మా విలేఖరి ప్రస్తావించి యున్నారు. సాంకేతిక విద్యా సౌకర్యాలలోటును గూర్చి మా విలేఖరి వివరించియున్నారు. ఉన్న కొద్ది దవాఖానాలలోగూడ తగినన్ని మంచాలులేక, ఔషధాలులేక పరిస్థితి యెంత చెడ్డగా నున్నదో మా విలేఖరి తెలిపియున్నారు. వ్యవసాయరంగములో తకావీ దరఖాస్తులు మంజూరు చేయుట యందు జరుగుచున్న ఆలస్యమును, విత్తనాల సప్లయిలో జరుగుచున్న ఆలస్యమును, సప్లయిచేయబడిన విత్తనాలు మంచిరకమువి కాని పరిస్థితిని గూర్చి మా విలేఖరి తన సమీక్షలో తెలిపియున్నారు. హైద్రాబాదు నగరానికి చుట్టు ఎనిమిదిమైళ్ళలోగల గ్రామాల పరిస్థితియే చాల అసంతృప్తికరముగా నున్నప్పుడు దూరముగా నున్న గ్రామాల పరిస్థితి యెట్లుండునో సులభముగా ఊహించుకొనవచ్చును.

తెలంగాణ ప్రాంతీయ సంఘము యీ విషయాలను గూర్చి తగిన అంకెలను, వివరాలను సేకరించి, ఒక ప్రణాళికను జిల్లా ప్రాతిపదికమీద సిద్ధముగా వించి, యీ ప్రణాళికను అమలు చేయించుటను గూర్చి శ్రద్ధవహించవలసి యుండును. ఈ పని సాధ్యమైనంత త్వరగా ప్రారంభముకావలసియుండును. తెలంగాణ ప్రాంత అభివృద్ధి స్థానికనాయకుల ప్రథమ బాధ్యత. ఈ బాధ్యతను నెరవేర్చుటలో తెలంగాణ నాయకులు తమ అంతరంగిక అభిప్రాయ భేదాలకు ప్రాధాన్యత నీయక ఐకమత్యముతో కృషి చేయవలసి యున్నది. తెలంగాణ జిల్లాలలో యీ అభిప్రాయము సర్వత్ర కనపడుచున్నదని మా విలేఖరి తెలిపిన సత్యమును తెలంగాణనాయకులు గమనించి కర్తవ్యనిర్వహణకు పూనుకొనవలెను

పార్లమెంట్ ఆగస్టు సమావేశం

ఢిల్లీలో అద్దె కంట్రోలుకు హోం శాఖచే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 19

పార్లమెంటు ఆగస్టు సమావేశంలో ఢిల్లీకి అద్దె కంట్రోలును విధించే బిల్లు కూడ హోంశాఖచే ప్రవేశ పెట్టబడుతుంది.

1878 నాటి భారత ఆయుధాల చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించే బిల్లు సుప్రీంకోర్టు మరియు హైకోర్టు జడ్జీల సర్వీసు పరిస్థితులకు సంబంధించిన బిల్లుకూడ ఆ సమావేశంలో ప్రతిపాదించబడుతవి.

సాయుధ దళాల ఆర్డినెన్సు, క్రిమినల్ ప్రొసీజర్ ఆర్డినెన్సులస్థానే బిల్లులు ప్రవేశ పెట్టబడుతాయి.

కార్మికునికి కనీసవేతనం రు. 80 ఉండాలని విజ్ఞప్తి

హనుమంతరావు కమిటీ నివేదికను అమలు జరపాలని ఐ. ఎన్. టి. యు. సి. వరంగల్ శాఖ కన్వీనర్ విజ్ఞప్తి

వరంగల్, జూలై 19

హనుమంతరావు కమిటి సిఫారసును అమలు జరుపాలని వరంగల్లు ఐ యన్. టి. యు. సి. కన్వీనర్. శ్రీ వి. గోవిందరావు కోరుతూ యిలా వ్రాస్తున్నారు.

"గత కొన్ని సంవత్సరములనుండి ప్రయివేటు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల కార్మికుల వేతనాల వ్యవస్థ పరిశీలన గురించి, అన్ని వర్గాల ప్రతినిధులతో ప్రభుత్వం ఒక కమిటీని నియమించి, దానిద్వారా నివేదిక పొందిన పిమ్మట మళ్ళీ పునః పరిశీలన విషయమై హనుమంతరావు కమిటీని నియమించి, తద్వారా నివేదించిన అంశాలు అసంపూర్ణంగా మంత్రివర్గ పరిశీలనలో యున్నట్లు తెలిసి విచారిస్తున్నాము ఈ సందర్భములో శ్రీ జి. వెంకటస్వామి యం. యల్. ఏ. (రాష్ట్ర) ఐ.యన్ టి.యు.సి. ప్రధాన కార్యదర్శి), ప్రభుత్వం తొందరలో హనుమంతరావు కమిటి సిఫారసులను అమలు జరుపని పక్షములో ఆమరణ నిరాహారదీక్ష పూనగలనని ప్రకటించటం ఎంతేని ప్రసంశనీయం. పైఆశయ సిద్ధికి కార్మికుల శ్రేయస్సు దృష్టియందుంచుకొని, కనీస, న్యాయ సమ్మత కోర్కెను సాధించుటకు శ్రీ జి. వెంకటస్వామిగారు పూనలోయే నిరాహార దీక్షను సంపూర్ణంగా బలపరుస్తూ, ఆత్మ ఆశయసిద్ధికి మా సానుభూతి, సహకారములు వరంగల్ ఐ.యన్.టి.యు.సి అధ్వర్యములో నడుపబడే యూనియన్ల పక్షమునుండి హామీ ఇస్తున్నాము. ఈ సందర్భంలో రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి. శాఖ ఎట్టి కార్యక్రమమిచ్చినా స్వచ్ఛందంగా స్వీకరించి అమలు జరుపుటకు వరంగల్ కార్మికులంతా కృతనిశ్చయులై యుండి, పిలుపునకు ఎదురు చూస్తున్నారు.

ఒకవైపు హాలీ కల్దారు మారకం, కొనుగోలు వస్తువుల ధరలు పెరగడం, ముఖ్యంగా ఆహార పదార్థముల ధరలు వివరీతంగా పెచ్చు పెరుగటం. దీనికి ప్రత్యామ్నాయంగా నేడు కార్మికులలో వేతనములు చాలా తక్కువ యుండటం కారణంగా, హాలికి సమానంగా కల్దారు. జీతములివ్వకపోవడం మరియు జీతములలో ఏమాత్రం నిష్పత్తి పెరుగనందున కార్మికుల జీవనప్రమాణము తక్కువ ఆదాయములో యుండుటవలన ప్రస్తుతం కార్మికుల నిత్యజీవితము లు చాలా కష్టంగా దుర్భర పరిస్థితులలో గడుస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఈ పరిస్థితిలో హనుమంతరావు కమిటి సిఫారసులను అమలు పర్చుటలో ప్రభుత్వం జాప్యం. కాలయాపన జరుపుటవలన, కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన ప్రబలుచున్నది. రెండోవైపు కొన్ని చిన్న పరిశ్రమల కార్మికులకు (రైసు, ఆయిల్ మిల్లుల మరియు తోళ్ళ పరిశ్రమల కార్మికులగురించి) నియమించిన వేతన నిర్ణాయక సంఘముల సిఫారసులను పరిశీలించిన పిమ్మట కనీస వేతనములుగా సదములు రూపొందించబడి ప్రకటించిన పిమ్మట గూడా అమలు జరుగకపోవడం. తిరిగి వునః పరిశీలనలోగూడా ఇంతవరకు ప్రభుత్వం అవలంబించే జాప్యం కాలయాపన శోచనీయం- ప్రస్తుతం కార్మికులలోని వాతావరణం నివురుకప్పిన నిప్పులాగా యున్నది.

కావున, ఇప్పటికైనా ప్రభుత్వంపై యథార్థ పరిస్థితుల దృష్టియందుంచుకొని కార్మికుల న్యాయసమ్మత కనీస కోర్కెలను మన్నించి, కార్మికులలోని అశాంతి, అసంతృప్తి ఆందోళనను దూరముచేసి, తోడుతో అసాంఘిక శక్తులకు సాకుగా అదునుకు అవకాశము నీయకుండా యుండుటకుగాను వెంటనే హనుమంతరావు కమిటీ నివేదించిన సిఫారసులను కార్మికునికి కనీస వేతనం రూ. 75/- (అలవెన్సు కలిపి) ఇచ్చుటకు శాసన రూపకంగా ప్రభుత్వం ప్రకటించాలని సదుద్దేశ్యముతో సవినయంగా అభ్యర్థిస్తున్నాము. శాసనము చేసినంత మాత్రమున లాభములేదు. ఎంతవరకైతే సక్రమముగా అమలుజరుగవో అందుకుగాను కార్మిక శాసనములు సక్రమంగా అమలు జరుపుటకు "ఒక పర్యవేక్షణ కమిటి నియమించబడాలి" లేదా ప్రభుత్వ అధికారులకు కచ్చితంగా సక్రమంగా అమలుజరిపించుటకు సంపూర్ణ అధికారము లొసంగబడాలంటూ ఇట్టి నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం సానుభూతితో విచారించి కార్మికులకు న్యాయంచేయగలదని దృఢంగా విశ్వసిస్తున్నాం.

రాజకీయ బాధితులకు సహాయం

సాలీనా 3 లక్షల రూపాయల గ్రాంటు

న్యూఢిల్లీ, జులై 19

రాజకీయ బాధితులకు, వారికుటుంబాలకు అవసర సమయాలలో ధన సహాయం చేసేనిమిత్తం సంవత్సరానికి 3 లక్షల రూపాయలతో ఒక నిధి ఏర్పాటు చేయబడింది. ఈ నిధి కేంద్ర దేశీయాంగ మంత్రి ఆధీనంలో వుంటుంది. జాతీయోద్యమ బాధితులకు సహాయంచేయడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతయినా అవసరసందర్భాలలో విడి వ్యక్తులకు ఈ నిధినుంచి ధన సహాయం చేయబడుతుంది. సాహస చర్యలు చేసినవారికీ, ప్రజాసేవ చేసిన వారికీ దేశసేవ చేస్తున్న వివిధ సంస్థలకూ వారి కృషికి పరిగణనగా అధికార అనధికారులకు సహాయం చేయబడగలదు.

రాజకీయ బాధితులకు ధనరూపంలోను, భూమి రూపంలోను, పెన్షన్లు, ఋణాలు, విద్యాసౌకర్యాల రూపంలోను సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు స్వంతపథకాలను అనేకం తయారు చేసుకొన్నాయి.

రాజకీయ బాధితులకు తిరిగి ప్రభుత్వోద్యోగాలుయిస్తే, అంతకు పూర్వం ప్రభుత్వోద్యోగులుగా వారికివున్న సర్వీసు, తిరిగి యిప్పుడు నియమించబడిన నాటికి పూర్వంగల ఖాళీకాలపు మొత్తం సీనియారిటీ, ప్రమోషనులు, కన్ఫర్మేషనులకు పరిగణించబడాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

రెండు ప్రభుత్వాలకు ఒకేడిజైన్‌లోని తపాలబిళ్ళ

వాషింగ్టన్, జులై 19

మహా సముద్రాలలో ప్రయాణం చేసే నౌకలు సెయింట్ లారెన్స్ నదిద్వారా సముద్రంచేరే ఏర్పాటు వచ్చే కరక్కాలం నుంచి ప్రారంభమవుతుంది. ఆ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అమెరికా కెనడా ప్రభుత్వాలు ఒకేడిజైనుకలిగిన ప్రత్యేక తపాలా బిళ్ళలను విడుదలచేస్తవి, వచ్చే సంవత్సరారంభంలో ప్రకటింపబడే ఆ స్టాంపు శాలూకు నమూనాను ఉభయ దేశాల ప్రతినిధులు ఆమోదించారని అమెరికా తపాలాశాఖ ప్రకటించింది. ఒకేరకమైన పోస్టేజి స్టాంపును రెండు ప్రభుత్వాలు విడుదల చేయటం ఇదే తొలిసారి. విడుదల చేసే తేదీ వగైరా వివరాలు తరువాత ప్రకటిస్తారు.

పవర్ ఆల్కహాలును ఎగుమతి చేయవచ్చు

అది మనకు చాల విదేశీ మారకాన్ని సంపాదించి పెట్టగలదని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహద్దూర్ వెల్లడి

బొంబాయి, జులై 18

ప్రస్తుతం వ్యర్థం అవుతున్న పవర్ ఆల్కహాలును భారత దేశం ఎగుమతిచేసి విదేశీ మారకాన్ని సంపాదించగలదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ వెల్లడించారు. ఇండియానుండి పవర్ ఆల్కహాలును కొనడానికి ఆస్ట్రేలియా అంగీకరించినదని ఆయనన్నారు.

మహారాష్ట్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు తన గౌరవార్థం యిచ్చిన విందులో మాట్లాడుతున్న శ్రీ శాస్త్రి ప్రస్తుతం దేశంలో లభించిన వస్తువులను యిక దిగుమతి చేసుకోడాన్ని నిలిపి వేయాలన్నారు.

ముడిసరకుల కొరతను ప్రస్తావించి పరిశ్రమకు అది ప్రత్యేక సమస్యగా పరిణమించినదని ఆయనన్నారు. పారిశ్రామిక ముడిసరకులకు అధిక ప్రాధాన్యం చూపాలని ఆయనన్నారు. ఈ విషయమై ప్రభుత్వ యిబ్బందుల్ని ప్రస్తావించి విదేశీ మారకంలో పరిమితుల దృష్ట్యా మనం మన అవసరాలకై యిష్టమైనన్ని సరకుల్ని దిగుమతి చేసుకోలేమన్నారు.

మార్కెట్ పరిశోధనకు దేశంలోనూ, బయటా తగు చర్యల్నిగైకొనాలని శ్రీ శాస్త్రి అన్నారు. ఇతర దేశాలకు ఏమికావాలో వాటినే ఎగుమతి చేయడం ద్వారా మన ఎగుమతులు పెరగ గలవు.

నిమ్నజాతుల వారికి కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం

గవర్నర్ నామినేషన్లలో కల్పించనందుకు విమర్శ

సికింద్రాబాద్, జూలై 19

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి కె. ఈశ్వరీబాయి ఒక ప్రకటనలో రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు గవర్నర్ నామినేషన్లను విమర్శించినది.

కౌన్సిల్‌లో ముస్లింలకు, క్రిస్టియన్లకు తగు ప్రాతినిధ్యమిచ్చి అసంఖ్యాకంగాఉన్న షెడ్యూలు కులాలను నిర్లక్ష్యం చేసినట్లు ఆమె పేర్కొన్నది.

పార్టీలతో నిమిత్తం లేకుండా మొత్తం షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల నాయకుల సమావేశాన్ని రిపబ్లికన్ పార్టీ త్వరలో ఏర్పాటు చేస్తుందని ఆమె పేర్కొన్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ

సలహా సంఘంలో నూతన సభ్యుడు

లాగోస్, జులై 19

ప్రపంచ ఆరోగ్యసంస్థ శాలూకు మానసిక వ్యాధుల సలహాసంఘ సభ్యుడుగా, నైజీరియా ఆరోగ్య ఆసుపత్రికి చెందిన డాక్టర్ టి. ఎమ్ లెంబోను ఒక సంవత్సరంపాటు నియమించారు. ఆఫ్రికన్ నిపుణులు ఆ సంఘ సభ్యులుగా పనిచేయటం ఇదే తొలిసారి. అక్టోబరు 20వ తేదిన జనీవాలో జరిగే మొదటిసంఘ సమావేశంతో పాల్గొనటానికి డాక్టర్ లెంబో వెడతారు. ఆ సభ్యులందరూ వారు పనిచేస్తున్న దేశాలలోని ఆరోగ్యాభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక విజ్ఞానాన్ని, విషయాలను ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదిస్తారు.

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియటు సంఘం

అధ్యక్షుడుగా శ్రీ వి.జనార్దనరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, జూలై 19

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ వార్షిక ఎన్నికలు జూలై 11 జరిగినవి. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ ఎ. జనార్దనరెడ్డి (ప్లానింగ్ అభివృద్ధి శాఖ) ఎన్నుకోబడినారు. ఉపాధ్యక్షుడుగా మహ్మద్ జైగ్ (విద్యాశాఖ), కార్యదర్శిగా శ్రీ ఎస్. కన్నారావు (పరిశ్రమల శాఖ), సంయుక్త కార్యదర్శులుగా శ్రీ నారాయణరెడ్డి (జి. ఏ. డి.), శ్రీ కె. జి. శేషగిరిరావు (ఆర్థిక శాఖ) కోశాధిపతిగా శ్రీ సి. ప్రకాశరెడ్డి (రెవిన్యూ శాఖ) మరో 11 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

గ్రామ సేవికలకు శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, జులై 19

తగినంత మంది గ్రామ సేవికలకు తర్ఫీదు యిచ్చి, సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులలో నియమించేందుకు వీలుగా కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి, అలహాబాదులోని కమలా నెహ్రూ విద్యాలయం, మధురలోని మహిళా సైల్ఫ్ విద్యాలయమూ, బొంబాయిలోని గ్రామబాల శిక్షణ కేంద్రము, ఈ మూడు సంస్థలలోను శిక్షణ తరగతులను ప్రారంభించడానికి ఆమోదించింది.

ఈ మూడు సంస్థలలో ఒక్కొక్కదానిలో నలభైయేసి మంది అభ్యర్థినులకు శిక్షణ ఇవ్వడం అవుతుంది. ఇది కాక కస్తూర్బాగాంధి జాతీయస్మారక నిధి తాలూకు వివిధ కేంద్రాలలో గ్రామ సేవికల శిక్షణ కార్యక్రమం కొనసాగించ బడుతుంది.

ఇండియా, ర్యుక్యూల మధ్య రేడియో టెలిఫోను సర్వీసు

న్యూఢిల్లీ, జూలై 19

ఇండియా, ర్యుక్యూల మధ్య జపాను మీదుగా రేడియో టెలిఫోను సర్వీసు ప్రవేశ పెట్టబడిందని సమాచార కమ్యూనికేషన్ల శాఖ డైరెక్టరు జనరలు కార్యాలయము నేడొక ప్రకటన చేసింది.

ఈ సర్వీసు క్రింద పిలుపులకు మొదటి మూడు నిమిషాలకు 50 రూపాయలు, ఆ తర్వాత ప్రతి నిమిషానికి 16 రూపాయల 70 నయాపైసలు రుసుము వసూలు చేయబడుతుంది. రిపోర్టురుసుము 8 రూపాయల 70 నయాపైసలు. ఈసర్వీసును భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంటనుంచి రెండున్నర గంటల వరకూ ఉపయోగించుకోవచ్చును.

సాంకేతికశాస్త్రానికి ప్రాధాన్యంకల్పించాలని

ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జులై 19

బీహారులో జైంట్ పుట్ వద్ద డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ సందర్భాన ప్రధానమంత్రి ఈ క్రింది విధంగా ఒక సందేశం పంపించారు:-

"జైంట్ పుట్ వద్ద డిగ్రీ కళాశాల ప్రారంభించబడినందుకు సంతోషిస్తున్నాను. ఈకళాశాల జయప్రదంగా నిర్వహించ బడాలని ఆశాంక్షిస్తున్నాను. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యాబోధ జరగాలని సూచించ గోరుతున్నాను. ఆధునిక విద్యావిధానంలో విజ్ఞానానికి సాంకేతిక శాస్త్రానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించవలసి ఉంది. అయితే కళలకు కూడా కొంత ప్రాముఖ్యం యివ్వక తప్పదు. ఇండియాలో మనం ఈనాడు ఎదుర్కోవలసిన జటిలతరమైన సమస్యలతో నిరుద్యోగిత ఒకటి. మన విద్యా విధానం ఈ సమస్యను పరిష్కరించడానికి తోడ్పడాలి."

మధ్యప్రాచ్య క్లిష్ట స్థితివలన మన ఆహార పరిస్థితిలో మార్పుండదు

ఎవరైనా ఈ పరిస్థితిని దుర్వినియోగంచేయ ప్రయత్నిస్తే కఠిన చర్యలు గైకొనబడునని శ్రీ జైన్

కలకత్తా, జులై 19

ప్రస్తుత పశ్చిమాసియా పరిస్థితివలన మన ఆహార పరిస్థితిలో మార్పేమీ ఉండదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ అన్నారు. కొందరు వ్యాపారులు ఈ పరిస్థితిని వినియోగించుకొని లాభపడ ప్రయత్నిస్తే వారిపై ప్రభుత్వం గట్టి చర్యల్ని గైకొంటుందని ఆయన హెచ్చరించారు.

పాట్నానుండి ప్రత్యేక విమానంలో యిక్కడికి వచ్చిన శ్రీ జైన్ ఇంటర్వ్యూలో మనదేశ ఆహార పరిస్థితిపై మధ్య ప్రాచ్య పరిస్థితి కొంత ప్రభావాన్ని వేయవచ్చునని, అయితే మనకు కొరత వచ్చేఅవకాశాలేదని అన్నారు. ఈ పరిస్థితిని దుర్వినియోగం చేయడం పొరబాటనీ అలా ఎవరైనా చేయగోరితే తగు చర్యలు గైకొనబడుతాయనీ ఆయనన్నారు.

యు. పి. మార్పు ప్రాంతంలోని జామ పరిస్థితి వర్షాలు ప్రారంభం కావడంతో చాల మెరుగయిందని శ్రీ జైన్ అన్నారు. ఆయన మూడు రోజులపాటు పశ్చిమ బెంగాల్ లో పర్యటించి అస్సాం వెడుతారు.

లారీ ఢీకొనగా కానిస్టేబిల్ మృతి

కర్నూలు, జులై 18

నిన్న యిక్కడ కె. సి. కాలువ సమీపంలో ఒక లారీ ఢీకొనగా కర్నూలు పట్టణ పోలీసు స్టేషన్‌కు చెందిన నగేశన్ అనే కానిస్టేబిల్ చనిపోయాడు.

ఆ కానిస్టేబిల్ సైకిల్‌పై వెడుతుండగా వెనుకనుండి వస్తున్న ఆ లారీ అతనిని గుద్దుకొనుటచే వెంటనే చనిపోయాడు.

నిరుద్యోగ సమస్య పరిష్కారం

ప్రభుత్వం ప్రజల సహకారంతో సాధ్యమౌతుందని శ్రీ జె. వి.

హైద్రాబాద్, జులై 19

ఇరిగేషన్ పవర్ మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు మొన్న లాల్ దర్వాజా వద్ద "మహాంకాళి" స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయబడిన ఉత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రభుత్వము, ప్రజల పరస్పర సహకారంతో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చునన్నారు.

తనకు సమర్పించిన మెమోరాండముకు జవాబిస్తూ కాంగ్రెసు ప్రభుత్వము జాతీయసమస్యలన్నిటిని ధైర్యముతో ఎదుర్కొంటున్నదన్నారు. దేశం సత్వరం పురోగమిస్తున్నది. నిరుద్యోగ సమస్యను ప్రస్తావించి పంచవర్ష ప్రణాళిక దీన్ని నివారించడానికే ఉద్దేశించబడిందన్నారు స్థానిక యువజన సంఘం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు.

శ్రీ బి వెంకటస్వామి, రఘువీరరావు ప్రసంగించారు.

(ఎ. ఎస్. ఎస్.)

పదార్థాలను ఊది గోదాములు నింపే క్రొత్తయంత్రం

బాటన్‌రూజ్ (లాసియానా), జూలై 19

పొడిసిమెంటు, గోధుమలు మొదలైనవాటిని గోదాములలోనికి నాలుగు అంగుళాల హోస్ పైపుద్వారా ఆ యంత్రం ధాన్యాది సరుకులను ఊదుతుంది. వాటిలో ఒకటి 800 క్యూబిక్ అడుగుల విస్తీర్ణం కలిగి, 55,000 పౌనులబరువు మోయగలిగిన శక్తిమంతమైంది.

పాత ఒప్పందాలను ఇరాక్ మన్నిస్తుంది

నూనె ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనదని గుర్తించినట్లు నూతన ప్రధాని ప్రకటన

బాగ్దాద్, జులై 19

కొత్త ఇరాక్ ప్రభుత్వం పూర్వపు నూనె ఒప్పందాల్ని మన్నిస్తుందనీ నూనె కంపెనీలతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నదనీ కొత్త ప్రధాని జనరల్ కాసిం ప్రకటించారు.

ఆయన తన ప్రభుత్వ నూనె విధానముపై ఒక ప్రకటన చేస్తూ ఇరాక్ జాతీయ ప్రయోజనాల్ని పరిరక్షించవలసిన అవసరం చాల ఉందన్నారు

నూనె ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాల అవసరమైనందున ఆ విషయములో పాత ఒప్పందాలన్నిటినీ అమలు జరపాలని ఇరాక్ సంకల్పిస్

కథానిక

శుక్ల పక్షం

"అభిమన్య"

మహాత్మాగాంధీ కోర్టులో పుంటున్న సత్యాన్ని కలుసుకోవాలని బయల్దేరాను. నికింద్రాబాదులోరైలుదిగి, నడకసాగిస్తున్న నేను, అసలు పెళ్ళి కలుసుకోవడమా వద్దా అని ఆలోచించవలసి వచ్చింది. కాని పావలా ఖర్చుచేసి ఇంతదూరం వచ్చాక, తిరిగిపోతే నాకు నేను అన్యాయం చేసుకున్నట్లవుతుందనే వుద్దేశంతో నడకవేగం హెచ్చించాను. అయినా, ఆలోచనలకు అంతరాయం కలగలేదు.

''సత్యంతో మాట్లాడి, కర్తవ్య ప్రబోధం చేయాలనేఉత్కంఠ నానాటికీ పెరిగిపోతోంది. అతనిపట్ల నాకెందుకీశ్రద్ధ?'' అని అనుకుంటూ వుండగానే సత్యం గదిని చేరుకున్నాను.

ఆ సమయములో నేను గాంచిన దృశ్యం భరించలేనిదయిపోయింది. సత్యంతో నాకున్న సంబంధాన్ని వ్యక్తీకరించలేను. ఎందుకో నాకెందు కర్థం అర్థపూరితము లయ్యాయి. సత్యంతో మాట్లాడటం అవరోహర్యం, దుఃఖాన్ని దిగమార్చుకుని లోపలకు పోయాను. నిశ్చాంతపోయి, ఒక్క క్షణం నిశ్చేష్టుడైనాడు సత్యం. చేతిలోని సిగరెట్‌ను పారవేయలేనిస్థితిలో నన్నుచూచి సత్యం గజగజ వణికిపోతున్నాడంటే, నాకేమిటో ఘనతనపించింది. నేనంటే అతడంత భయభక్తులతోవుండగా, అతడి స్వవిషయంలో శ్రద్ధతీసుకోవటానికి సంశయించవలసిన అవసరము లేదనిపించిందినాకు. మా ఇద్దరిమధ్య ఆత్మీయతెలువంటిదో ఇరువురికీ తెలుసు. అందుకనే, నేనంటే సత్యానికిభయం! అతడంటే నాకంతటి స్వతంత్రం, దనువు.

సిగరెట్ ఆఖరివరకూ కాలి, వేలుచురుకు మనగానే అవతలకు గిరాటువేశాడు సత్యం. నేనునవ్వాను. సత్యం ముఖం మ్లానమైపోయింది

'సత్యం! నీవు మీ పూరునుంచి హైదరాబాదుకు ఎందుకొచ్చావో తెలుసా?' అన్నాను. సత్యం తల వంకించాడు.

'ప్రతివాడూహైదరాబాదు కాలేజీల్లో చదవటానికి వ్యామోహపడుతున్నాడు. ఇక్కడున్న బూజు పీక్కుతినాలని ఆరాటపడుతున్నారు. మీనాన్న అభిప్రాయం అదికాకపోవచ్చుగాని, కాలేజీ విద్యాభ్యాసానికి నిన్ను ఇక్కడికి పంపాడు గదా! ఇక్కడ నీ బాధ్యతను నీవు సక్రమంగా నెరవేరుస్తున్నావా?'' అంటూ సత్యం కళ్ళల్లోకి తీవ్రంగా చూడగలిగాను. సత్యం మాట్లాడలేకపోయి, తలదించుకున్నాడు.

'చిన్న వయస్సులో స్కూలు ఫైనలుప్యానయ్యావని మీతల్లిదండ్రులతోపాటు మేము ఎంతో ఆనందించాం. మీనాన్న కంటున్న కలలు నిజమవుతయని ఆశపడుతున్నాం. నీ నుంచి ఎంతో సహాయాన్ని కోరుతున్నది మీకుటుంబం. మీనాన్న పైకేమీ అనకుండా, నిండుకుండ మోస్తూ గంభీరంగా వుంటున్నాడంటే, ఆయనలో ఎంతటి ఆత్మాభిమానం గడ్డకట్టివుందో అర్థము చేసుకో'.

నేను చెప్పే మాటలు అర్థము కాకనో, వీడెవడు నాకు చెప్పటానికనుకుంటున్నాడో, సత్యము నోటి వెంట పలుకు శబ్దము నా ముందు అతడొక మణిపూస (?) అయిపోయాడు. నిజానికి సత్యము కంటే నేను ఆ రెండ్లు మిన్న. ఆ రేండ్ల క్రితం ఇంటరు ఫేలయి, ఇక పైకి ప్రాకే మనోధైర్యాన్ని కోల్పోయి, చదువుకు స్వస్తి పలికి, అటు కుటుంబానికి, ఇటు నాకు, నేను తీరని ద్రోహం చేశాను. ముఖ్యంగా నా వ్యక్తిగత జీవితము ఘోరంగా అన్యాయమైపోయింది. అందుకు కారణాలు వేరే లేవు. కేవలం స్వయంకృతాపరాధము! చదువుకున్నంత కాలం తలెత్తని నమున్య. అది భ్రష్టమయ్యే నరికి పేయి నాలుకలు చాచుకుని, బుసలు కొడుతూ ప్రత్యక్షమైంది ఉద్యోగం కావాలి! అది లేకపోతే బ్రతకలేను; మరొకళ్ళను బ్రతికించలేను. ఇంట్లో వాళ్ళ ఎత్తిపొడుపులతో; బయటి వాళ్ళ అపహాస్యాలతో మానసికముగా తీవ్రంగా దెబ్బతిన్నాను. ఆ ప్రభావం మస్తిష్కంపై చురుగ్గా పని చేసిందని తెలుసుకున్నప్పుడు ఎన్ని గంటలు దుఃఖంలో మునిగి తేలానో, నా గత చర్యలను స్మరించుకుని ఎంత కుమిలిపోయానో చెప్పటానికి మాటలు చాలవు. అయితే, అదంతా 'గతజల సేతుబంధనం'అని పించి, నన్ను నేనే ఓదార్చుకుని, భవిష్యత్తు వైపుకు దృష్టి మరలించాను. ఐదేండ్ల క్రితం హైదరాబాదు వచ్చేక, ఓ సన్నకారు ఉద్యోగం లభించగా, చావు భీతి లేకుండా జీవితం సాగిపోతోంది. ఆనాడు జీవితంతో ఆడిన చెలగాటాన్నీ, పొందిన భంగపాట్లనూ జీవితాంతం మరిచిపోలేనేమో! నా వల్ల యీ లోకంలో ఎవరెంత నష్టపడ్డారో, ఎవరేవిధంగా క్రుంగిపోయారో! ఆ పాపాన్ని వద్దు అనకుండా అనుభవిస్తున్నాను. ఇంతకంటె నరకలోకం వేరే వుందన్న విషయం నాకు కేవలం ఉత్ప్రేక్షగానే అనిపిస్తోంది. నా వయస్సూ పాతికకు రెండు తక్కువే! సత్యానికి ప్రబోధం చేసే విషయంలో తటపటాయించింది అందుకే! నాకు నీతులు చెప్పేవాడివి నీవేపాటి జీవితాన్ని బాగు చేసుకున్నావ్? అని అడిగితే నేను ఏమి మాట్లాడగలను? నీవు కుటుకు సిగరెట్లు త్రాగావా? అనలు నిన్ను చూచే నేను చేర్చుకున్నదంటే తల యెక్కడవుంచుకోవాలి? అన్న సందేహాలు నన్ను పీడించినయ్! బ్రతుకును చెడగొట్టుకున్నాను గనుకే, బలమైన అనుభవం సంపాదించాను. జీవితానికి ఒక నిర్వచనం ఇచ్చుకున్నాను. జీవిత రహస్యాన్ని శోధించి తెలుసుకోగలిగాను. అని చెప్పి, సమాధానపరచవచ్చునన్న ధైర్యం నన్ను ముందుకు త్రోసింది.

అంతటితో సంభాషణ ముగించి 'సత్యం, వెళ్ళివస్తాను. ఏమిటో, అప్పుడప్పుడు నిన్ను కలుసుకోవాలని మనసు పీకుతూవుంటుంది. మరొకసారి కలుసుకుంటాన'ని చెప్పి, నికింద్రాబాదు స్టేషనుకు నడక సాగించాను. పది నిముషాల్లో స్టేషన్ చేరుకున్నాననే సంతోషంతోపాటు, మరో అర్థగంట వరకూ లోకల్ రేదన్న సంగతి తెలిసి, కలిగిన విచారం జోడయి, ఓ బెంచీమీద కూలేసినయ్ నన్ను.

... ...

సత్యం వాళ్ళ తాతయ్య పేరు రామదాసుగారు. వెనకటికి, ఆయన కుటుంబాధికారాని కొచ్చేనాటికి, నూరెకరాల నలక్షణమైన సేద్యం వుండేదట. రామదాసుగారి దర్జా, హుందాతనం ఆ ప్రాంతంలో మరెవ్వరిలోనులేవు. ఆయన వీధంట నడుస్తుంటే, ఆడది రీతిగా నిల్చోటానికిగాని, రైతులు కూర్చోటానికి కాని, ఆస్కారంలేదు. కుటుంబ విషయం విచారిస్తే, సంస్కారమనేది అక్కడే జన్మించి, శాఖోపశాఖలుగా విస్తరించిందేమోనని పిస్తుంది. ఆకుటుంబ సాంప్రదాయాన్ని ఎవరూ శంకించలేరు. రామదాసుగారి సంసారంలోఆడవాళ్ళను చెప్పుకొని, ఇతరుల విషయము చర్చించుకోవలసిందే! రామదాసుగారు హాల్లో కూర్చున్నారంటే, గట్టిగా అడుగులు మోపడంగాని, పెద్దగా నవ్వడంగాని జరిగితే ఆయన సహించరు. ఆడవాళ్ళు అలావుంటే వున్న ఇద్దరు కొడుకులు నిషధ యోగ్యులు. ఊ... అంటే ఆగిపోవాల్సిందే! రామదాసుగారి ముందు కంఠమెప్పి మాట్లాడే సాహసంలేదు ఒక్కరికీ. చాలమంది అనుకుంటారు... వాళ్ళవి అస్వతంత్ర జీవితాలు... అని. కాని, రామదాసుగారు వేరొక అర్థంచెపుతుండేవారు మా నాన్నగారితో ''కమ నిష్ఠుడు'' అని. సుశిక్షితంగాని జీవితం అనలు జీవితమే కాదని ఆయన వాదన. ఆయన వాదనను ఎవరన్నా ఖండించటానికి ప్రయత్నిస్తే, త్రాచు పాములావడగవిప్పుతాడు. ముక్కుకు సూటిగా మాట్లాడేవాడంటే లోకానికే వెగటు... అన్నపరమనత్యాన్ని అనతికాలంలోనే గ్రహించి, తన ధోరణిత్యజించుకున్నారు రామదాసుగారు. పదిమంది అభిప్రాయాలతో ఒక కార్యాన్ని చేయవలసిన అవసరం ఆయన జీవిత కాలములో

(4వ పేజీ చూడుడు)

మీకు తెలియునా ?

చేనేత వస్త్రాల ఎగుమతి

భారతదేశ అభివృద్ధి ప్రణాళికలకు అవసరమైన విదేశ ద్రవ్య సముపార్జనకు చేనేత పరిశ్రమ దేశ ఆర్థిక వ్యవస్థతో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నది.

గత రెండు సంవత్సరాలలోను చేనేత వస్త్రాల ఎగుమతి వల్ల విదేశ ద్రవ్యం సంపాదన పెరిగింది. 1954-55 లో 822 లక్షల రూ. లు, 1955-56 లో 846 లక్షల రూ. లు వచ్చాయి.

భారతదేశ చేనేత వస్త్రాలకు సింహళం, ఏడెన్, ఇరాక్, సౌదీ అరేబియా, సూడాన్, బ్రిటిషు, పశ్చిమ ఆఫ్రికా, మలయాలలో మంచి గిరాకీవుంది- మిగిలిన దేశాలలో, అమెరికాలోకూడ మంచి గిరాకీ ఏర్పడింది-

చేనేత వస్త్రాల ఎగుమతిని పెంపొందించడానికిభారతప్రభుత్వం తరుచుగా పథకాలను అమలు జరుపుతున్నది- 1952 నవంబర్‌లో నెలకొల్పబడిన అఖిల భారత చేనేత సంస్థ విదేశ మార్కెట్లలో చేనేత వస్త్రాలకు ప్రాధాన్యము లభించేందుకు కృషి చేస్తున్నది.

ముఖ్యప్రాధ్యం, దూరప్రాచ్యాల్లో చేనేత వస్త్రాల మార్కెటింగ్ ఆఫీసర్లు నియమించబడ్డారు- ఏడెన్, బాంకాక్, చిటగాంగ్, కొలంబో, కరాచీ, రంగూన్, సింగపూర్‌లలో చేనేత వస్త్రాల ప్రదర్శన కేంద్రములు నెలకొల్పబడ్డాయి-

ఎగుమతి చేయబడే చేనేత వస్త్రముల నాణ్యాన్ని పరీక్షించి, వాటిమీద అట్టి గుర్తులు వేయాలని అఖిల భారత చేనేత సంస్థ నిర్ణయించింది ఇందుకుగాను మద్రాసులో ప్రత్యేక సంస్థ నెలకొల్పబడనున్నది.

కలగలేదు. భగవంతుడు ప్రసాదించిన మేధతో గంటలకొలది ఆలోచించు...ఒక నిర్ణయానికిరా! భగవంతుడు మెచ్చేటాడు... లోకమునకు భయపడే పని లేదు అంటారు రామదాసుగారు. ఆయన ఏది చెప్పినా తూచినట్లు చెబుతాడని అందరికీ తెలుసు. ఆచరించడమంటేనే వ్యక్తిగాడు విముఖత కనబరుస్తాడు. అల్లాంటి రామదాసుగారు...నలుగురు ఆడపిల్లలకు మనుమగా పెళ్ళిళ్ళు చేశారు. పాతికెకరాల వరకూ కరిగిపోయింది. అప్పుడూ రామదాసుగారు విశేషంగా చింతించలేదు. తన బాధ్యత నంతానాన్ని సుఖపడేట్టు చేయడం! తనకల్లాంటి విర్పాటు చేసిపోబట్టే తండ్రి, సర్వసుఖాలు అనుభవించాడు...తరించాడు. తన కర్తవ్యం తను నెరవేర్చడంలో తప్పేముంది? అనుకొన్నారట రామదాసుగారు.

రామదాసుగారి పూరికీ, బస్సు పోయే రోడ్డుకూ అంతా రెండు, మూడు ఫర్లాంగుల దూరముంటుంది; ఆకాస్త దూరాన్నైనా, ప్రత్యేకించి నవారి బండిలో పోవాల్సిందే తప్ప నడిచే పద్ధతి లేదు. ఆడవాళ్ళైన పక్షంలో ఎంత డబ్బయినా ఖర్చుగానీ, ఎంత దూరమన్నా వుండనీ మేనాలో వెళ్ళితీరవలసిందే! మనుషులు దొరక్కపోతే, ప్రయాణము మానుకుంటారుగాని, బస్సులో పోయేవారు కాదు. రామదాసుగారి పేరు ప్రతిష్ఠలు ప్రతి చిన్నపిల్లవాడి దగ్గర నుంచీ యెరుగుదురు. కాని, ఎంత కాలమని సాగుతుంది? దమ్మిడీ ఆర్జన లేని వ్యయం కావడం వల్ల, ఇద్దరు కొడుకులూ విద్య పూర్తి చేసేనరికి సెంటు భూమిగాని, గజం చోటుగాని లేకుండా నున్నయింది.

పూపులమ్మిన చోటనే కట్టెలు అమ్మవలసిన పరిస్థితివర్పడటం వల్ల, రామదాసుగారు కుటుంబాన్ని గుంటూరుకు తరలించారు. ఆస్తి కరిగిపోవటం ఆయన ఆత్మాభిమానమునకు గొడ్డలిపెట్టుగా పరిణమించింది. అందుకని, ఆయనంతగా క్లేశపడలేదుగాని, భవిష్యజీవితాన్నికూడ వెనకటి గౌరవ ప్రపత్తులతో, వెలితి పడకుండా గంభీరంగా కొనసాగించుకపోవాలని సంకల్పించారు. రామదాసుగారు గుంటూరు వచ్చినప్పటినుంచీ, ఆ కుటుంబంతో మాకు సంబంధము యేర్పడింది. మా కుటుంబమూ ఇంచుమించు అదే సాంప్రదాయ బద్ధంగా, కట్టుదిట్టంగా సాగిపోతుండ

కలకత్తా తాలూకు ఒక నివారులో ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం ఒక కుటుంబానికి ప్లేగు నివారణ నిమిత్తం టీకాలు చేస్తున్న దృశ్యం ఇది. దారిద్ర్యాన్నీ, వ్యాధులనూ నిర్మూలించడానికి జాతీయస్థాయిలో ఈనాడు పెద్ద ఎత్తున కృషి జరుగుతోంది.

స్కెచ్ :-

మేడిపండు

కె. ఆర్. కె. ప్రసాద్

మా యెదురింటి ముందు వాటాలోఉన్న దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటారు! భార్యాభర్తలు ఒకరిమీద ఒకరు చూపే అన్యోన్యత చూసేవారలకు ఎంతో ముచ్చటగావుంటుంది. ముఖ్యముగా ఎదురుగావున్న గదిలో వుంటున్న నాకు వారింట్లో జరిగే విషయాలు నా గదిలో జరిగేట్టుగా ఉంటున్నందువల్ల, వారి అన్యోన్యమును చూచి అసూయ పడాల్సి వస్తూందేది. ఆవిడ, ఆయన ఇంట్లో ఉంటున్నప్పుడు తప్పించి, మిగతా వేళలలో విశ్రాంతిగా ఈజీఛయిర్‌లో పండుకుని వార్తావతికల్లోనూ, వారపత్రికల్లోను మునిగి తేలుతూ వుంటుంది అతనూ, ఆఫీసునుంచి తిరిగి రాగానే ఆవిడతో చక్కగా కబుర్లు చెబుతూ ఉల్లాసంగాఉంటాడు. ఇంకొక్కరైతే ఈనరికి ఆ వీధిలోని వారందరితోనూ పరిచయం చేసుకుని ఉండేవారు. కాని, వీరికి అలాంటి అభిప్రాయం లేనట్టేవుంది.

ఆవిడ యితరవేళల్లో వీధిలోకి రాకపోయినా, సాయంత్రమయ్యే సరికి చక్కగా అలంకరించుకుని అతని రాకకై వేచి వుంటుంది. పావం! సాయంత్రం ఐదు గంటల నుంచి యెదురు చూసినా అతను మాత్రం రాత్రి9గం॥లకుకాని ఇంటికి రాడు. ఈవిధంగా ఆ భార్యాభర్తలకు యెడబాటు కలిగించేంత పనిని కల్పిస్తూన్న ఆఫీసరు నిజంగా క్షమించదగినవాడుకాదు. అతను రాత్రైనా పూలను మాత్రం మరువడు. అతన్ని వీధిమలుపులో చూసిందే తడవుగా లేడి పిల్లలా పరుగెడుతుంటావిడ ఇంట్లోకి. అతను ఇంటిని సమీపిస్తున్న కొద్దీ తననడక వేగాన్ని రెట్టింపు చేస్తాడు. వీధిలో ఎవరూ చూట్టం లేదని తెలిస్తే పరుగెడుతూ ఇల్లు చేరుకుంటాడు. లోపలికి వెళ్ళిందే తడవుగా ఆవిడ అతని కోటు విప్పుతుంది. బూట్లలేసులువదులుచేస్తుంది. ఆవిడ లేసులుచేస్తున్నప్పుడే అతను తన చేతిలోవున్న పూలగుత్తిని ఆవిడ జడలో తురుముకాడు ఆవిడ ఆదేం తెలియనట్టుగా నటిస్తుంది. బూట్లు, కోటు విప్పేసిన తర్వాత లుంగిని అందిస్తూ.

'ఈవేళ పూలు తెచ్చినట్టులేరే!' అంటుందావిడ.

''తేలేదు సుశీ!'' అంటాడతను.

ఆవిడ తనచేతుల్ని జడమీదికి పోనిస్తుంది. 'అమ్మ! దొంగా! తెచ్చిపెట్టేశారన్నమాట' అంటూ కిలకిలా సెలయేరు పారునట్టుగా నవ్వుతుందావిడ.

ఆవిడ హననంతో తను కృతకలుపుతాడతను. రోజూ ఇలాగే గడుస్తూన్న వారికి విసుగు కాని అనన్యాంకాని ఉండదు. పైగా రోజు రోజూకూ విచిత్రానుభూతితో నూత్న దంపతుల్లా వ్యవహరిస్తారు వారిద్దరూ. తను దినపత్రిక చదువుతూ ఆవిడకు బోధపరుస్తాడతను. ఆవిడ కుతూహలంతో వింటుంది. కొంత సేపు ముచ్చట్లు, కొంతసేపునవ్వులు- అంతవరకే చూడగల్గుతాను నేను. ఆతర్వాత ఆరిపోయిన విద్యుద్దీపం నన్ను వారి ప్రపంచంనుండి తరిమేస్తుంది.

ఆవిడ అతనికన్నా చాలాముందుగా లేస్తుంది. పాలమ్మి కోసం బయటికి వచ్చినప్పుడు ఆవిడను చూస్తాను. అప్పటికప్పుడే స్నానాదులు ముగించుకున్నట్టగపడుతుందావిడ. వీధివైపున్న గదిలోనే పడుకుంటాడతను. ఆవిడ అతనికి మేలుకొలుపు పాడుతుంది. అతడు మెకుకక వచ్చినాగుర్రుపెడతాడు. ఆవిడ ఆప్యాయంగా లేయమంటుంది. అతను బెట్టు సరిచేస్తాడు. ఆవిడ కోపగించుకుని ముఖం అటువైపు తిప్పుకుంటుంది. ఇక అతని వంతు అతనులేచి గడ్డంపట్టుకుని బుజ్జగిస్తాడు ఆవిడ ప్రసన్న వదనంలో చిరునవ్వు తాండవిస్తుంది. నీటిలో వేసిన రాయిలా ఆ చిరునవ్వు పెద్దగా వ్యాపిస్తుంది ఇద్దరు కిలాకిలానవ్వుతూ లేస్తారు.

ఆవిడకు పాతికేళ్ళపైబడి వుంటుంది. అతనికి ముప్పైఐదేళ్ళుంటాయి. కాని వారిద్దరూ పెళ్ళయిన వారిలా ఆనందంగావున్నారు. అతని కోసం ఆవిడా, ఆవిడకోసం అతను యెదురుచూస్తారు.

నాకూ పెళ్ళయింది నాకూ భార్యవుంది. నాది దాంపత్య జీవితమే. నేను చిన్నవాణ్ణే. నా భార్య అందమైనదే. మాకు ఆనందం కావాలి! మేము వారిలా వేడుకగా వుండాలి! కాని ఇవన్నీ తీరని కోరికలే!

నాకు పెళ్ళయి రెండేళ్ళు కావస్తూంది, పెళ్ళయినప్పటినుంచీ మా ఆవిడ కాపరానికి రాలేదు. కారణం, ఆవిడ తలిదండ్రులు బీదవారు ఒప్పుకున్న మేరకు కట్నం ఇవ్వలేకపోయారు. ధైర్యం చేసి మా తలిదండ్రుల్ని ఎదిరించి ఆవిడను పిలుచుకుని వచ్చేందుకు నా చేత కాదు అందుకే నా దాంపత్య జీవితం అందని మ్రానిపండైనది.

నా స్నేహితుడు శాస్త్రి వున్నాడు. అతనికి పెళ్ళయింది. కాని, నాకు తెలిసినంతవరకు అతనికి దాంపత్య జీవితంలో సుఖం లేదు. దారిద్ర్య బాధలటుంచి, అతని శ్రీమతి వల్ల అతనికి ప్రశాంతత లేదు. ఆవిడ గయ్యాళి. మొగుడు అంటే 'బానిస' అనే రకము. సమయాసమయాలు చూడక, అతన్ని పనులకు పురమాయిస్తుంది. అందు నిమిత్తమే మా శాస్త్రి 'ఓవర్‌వర్కు శాస్త్రి' అయ్యాడు ఆఫీసులో. అతను ఇంటికి వెళ్ళాలంటే భయపడ్డాడు. మా యెదుటింటాయనలా ఎవరూ చూడకపోతే, పరుగెత్తి యిల్లు చేరుదామనుకోవు. వీలు చిక్కితే సినిమాకో, స్నేహితునిలుంటికో వెళ్ళేందుకు ప్రయత్నిస్తాడు. మరి శాస్త్రి ఏం పాపం చేశాడు? అతనికెందుకీ కష్టము? అతనిపై ఆవిడకోల ఈ కక్ష? మా యెదురింటి దంపతులకెందుకు యీ ఆనందం? వారికెందుకు ఈ అర్థంలేని సౌఖ్యం?

మా అక్కయ్య పెళ్ళయిననాటి నుండి సుఖమన్నమాట యెరుగదు. అత్తగారు, మరుదులు, ఆడబిడ్డలు కొరత లేకుండా వున్నారు మా అక్కయ్యకు. ఆవిడ పెద్ద కోడలు. కాఫీ మొదలుకొని, రాత్రి వాకిళ్ళు బీగాలు వేసేంత వరకు ఆవిడకు పనే! అత్తగారు ఆజ్ఞాపిస్తుంది, భర్త పురమాయిస్తాడు, మరదులు యాచిస్తారు, ఆడపడుచులు చేయించుకుంటారు, మామగారు మర్యాదగా బుజ్జగించి సాఫల్యం పొందుతాడు. పిల్లల కోసం ఆవిడే చేస్తుంది. అందరికోసం ఆవిడే చేస్తుందేకానీ, ఆవిడకోసం ఒక్కరూచేయరు, పని ప్రస్తావనవస్తే అత్తగారు ''మా కోడలు పేడబొమ్మ తల్లీ, పనీ-గినీ చేతగాదు'' అంటుంది. భర్త సానుభూతి ప్రకటించడు. తతిమ్మావారు ఆవిడ ప్రస్తావన యెత్తరు. మరి ఆవిడకూ, మా యెదురింటావిడకూ ఈతారతమ్యమెందుకు? మా అక్కయ్య ఈజీఛయిర్‌లో పడుకుని పత్రికలు తిరుగెయ్యదే!

అన్నివిధాలా ఆదర్శపాత్రులు యెదురింటి దంపతులు. సినిమాకి, షికార్లకి వెళతారు. ఆనందంగా వుంటారు. చక్కగా అలంకరించుకుంటారు. దుఃఖము యెరుగరు. చీకు చింతాలేని జీవితం.

వచ్చి పదిహేను రోజులే అయినా మాయెదురు వాటా దంపతులంటే యెడతెగని మమకారం ఏర్పడింది నాకు. వారితో పరిచయం చేసుకోవాలి వారి ఆనందానికి మూల కారణం తెలుసుకోవాలి. వారను సరించే పద్ధతులు తెలుసుకోవాలి. వాటిని ఆదరణలో పెట్టాలి. ఇతరులకు నేర్పాలి. బ్రతికి ఇంటినీ స్వర్గసీమగా మార్చాలి. ఇదే నాఆశయం

ఆరోజు ప్రొద్దున్నే లేచాను. నా కార్యక్రమాల్లో మొదటిది యెదురింటి కిటికీకైపుచూట్టం. ఆశ్చర్యం! వారి యింటిముందు గుంపులు మూగారు. పోలీసుల జాడనూడా అగపడుతూంది. వెంటనే నా మనస్సు విషాదపూరితమైంది. నాకు తెలుసు ఏం జరిగివుంటుందో! ఆయన ఆకస్మాత్తుగా గుండె ఆగి చనిపోయి వుంటేడు. లేకపోతే అతను రాత్రి ఇంటికి వస్తూన్నప్పుడు లారీ ఢీకొని వుంటుంది. ఒకవేళ అతను బాగానే వుంటే. ఆవిడ కాలుజారి క్రింద పడి మరణించి వుంటుంది. అలా కాకపోతే పొరపాటున పాయ్యి అంటిస్తూ కిరసనాయిల్ స్టోవుతో పాటు ఆహుతి అయివుంటుంది. ఛీ! పచ్చని కుటుంబంలో చిచ్చుపెట్టేందుకే దేవునికి చేతులెలావచ్చాయో!

వెళ్ళి విచారిస్తాతునుకొని తిరిగి ఆ యింటి వైపొకసారి చూపులు తిప్పాను. మాఎదురింటాయన్ను పోలీసుతీసుకొనిపోతున్నాడు: కాని పోలీసు అతన్ని తీసుకవెళ్తున్నాడా లేక, అతను పోలీసును అనుసరిస్తున్నాడా అన్నది సందేహాస్పదంగానే వుంది.

''అయినా, యిదేం చోద్యము బాబూ!'' అంటూ, బుగ్గమీద వేలు వేసుకుని వచ్చింది మా దాసీది రంగమ్మ.

''ఏం జరిగింది రంగమ్మా!'' అని ఆతృతగా ప్రశ్నించాను.

''ఛీ! ఛీ! పుట్టరాని బుద్ధులు పుడ్డయి, వెనవముండాకీళ్ళకి'' అంది.

''ఎవర్ని నీవు అంటూండేవు!'' అని అడిగాను.

''ఇంకెవర్ని బాబు! మన యెదురింటి చిలకా-గోరింకల్నే.''

''ఇంతకూ, పెండ్లాలే అంత మంది గుమిగూడారెందుకు?''

''పోలీసోళ్ళు వస్తే, గుమిగూడకయేజేత్తారు బాబూ!.''

''పోలీసులెందుకొచ్చారు.?

''పెద్దవ పనులు సేత్తే ఆరేగా వచ్చేది! ''

''ఏంటి రంగమ్మా! అసలు జరిగిందేవిటో చెప్పు?'' అని అడిగాను విసుగ్గా.

''మన యెదురింటోవున్న ఆ పతిరతకి ముగ్గురు బిడ్డలుట!''

''మరి, వారిక్కడ లేరా?''

''ఇక్కడెందుకుంటారు బాబు? ఆవిడకు పెళ్ళయి పదేళ్ళయిందట. మొగుడితో తిన్నగా కాపురము చేయక, పసికందుల్ని వదిలేసి, ఆ ముండావాడితో లేచి చక్కా వచ్చేసింది. ఆడు మాత్రం తక్కువా, పెళ్ళాన్ని, నలుగురు బిడ్డల్ని వొదిలేసి దీనితో వచ్చాడు. పోలీసులకు కంపిలేంటు ఇస్తే, ఈడే పట్టుకున్నారుట. ఆ ముండకొడుకు ఆళ్ళ వూళ్ళోవున్న వుద్యోగాన్ని వొదిలేసి, ఈడికొచ్చి ఉద్యోగము కోసం తిరిగాట్ట ఉద్యోగము ఎవరిత్తారు. చివరికి జేబులు కొట్టబోయాడు. అదేం సులబమా!, పోలీసులకి పట్టుబడిపోయాడు.''

''అయితే దొంగతనం, వంచన రెండు నేరాలు చేశాడన్నమాట.'' అన్నానేను.

''అన్నమాటేబాబు. దానికి కూడా ఈడితో లేచి వచ్చినందులకు శిక్ష అవుతుందిట''

'అవును రంగమ్మా! అదీ నేరమే!'

అయినా నేననుకున్న ఆదర్శ దాంపత్యం ఇలా మేడిపండు దాంపత్యంలా తయారయిందే అని విచారించాను.

ఆకర్షణీయమైన కమిషన్

వచ్చేతిమీద 1959 సం॥ మా అందమైన బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు స్వీకరించుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు వ్రాయండి.
Hindusthan Art Engraving Co; P. Ltd.
P. O. Box No. 10832
Calcutta- 9.

విషభోజనంవల్ల మరణాలు

విచారణసంఘం నివేదిక

న్యూఢిల్లీ, జులై 19

1958 ఏప్రిల్, మే నెలలలో కేరళ మద్రాసు రాష్ట్రములలో విషభోజనం తినటంవల్ల సంభవించిన మరణాలను గురించి విచారణ జరపడానికి ఇండియా ప్రభుత్వం మే 28 న ఒక విచారణసంఘాన్ని నియమించిందనీ, విచారణ ప్రారంభించిన తర్వాత నెల రోజులలోగా నివేదిక సమర్పించవలసిందిగా విచారణ సంఘాన్ని కోరడమైనదనీ, విచారణసంఘం జూన్ 6 వ తేదీన విచారణను ప్రారంభించిందనీ, జులై 5 వ తేదీన ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందనీ, విచారణసంఘం వారి సిఫార్సులు ప్రస్తుతంపరిశీలనలో ఉన్నాయనీ, ఈలోగా నివేదిక విడుదలచేయబడుతోందనీ తెలుపుతూ ఆరోగ్యమంత్రిత్వశాఖ నేడొకపత్రికా ప్రకటన చేసింది.

PHONE No 4507
క్రొత్త రకముల వస్త్రముల కొరకు
నీలకంఠం సత్పింలు
సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఆ.ప్ర.
N. NARSIMLU CLOTH MERCHANT
SULTANBAZAR, HYDERABAD, A.P.
T. KESHAV

A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు
మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు
వెంటనే వ్రాయండి.
ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు
161, యరవాడ- పూనా.

కోల్‌సైట్ మితవ్యయ వంట చెరకు
KOLSITE
Economy Fuel
రీజనల్ డిస్ట్రిబ్యూటర్స్ లేబోరేటరీ
ఉప్పల్ రోడ్ హైదరాబాద్-9.
స్థానికులపట్టికి దళారీలుమీద పొందగలరు.



డబ్బు మిగల్చటానికి
ప్రతిది
ఇంటివద్దనే
కుట్టండి

ఉషా
కుట్టు యంత్రము
తయారు చేయు వారు
దిజై ఇంజనీరింగ్ వర్క్స్
కలకత్తా
హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు
నాథూ లాల్ జీ
రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 6415)
గర్ ఫొండ్రి హైదరాబాదు- ద (ఫోన్: 5118)
ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజంట్లు

శుక్ల పక్షం

(3వ పేజీ తరువాయి)

టాన పరస్పరం మనసులు ఏకీభవించినయ్! ఆడవాళ్ళకాడవాళ్లు, మగవాళ్ళకు మగవాళ్ళు అనిర్వచనీయమైనఆత్మీయతనువాంఛించారు. ఒకరికొకరు చేదోడువాదోడుగా, గుట్టుచప్పుడుగా పెళ్ళితీసుకపోతున్నాం. మొదట్లో రామదాసుగారికి, మా నాన్నకు అభిప్రాయ భేదం వచ్చినా, కాలక్రమేణ ఇద్దరూ ఒకరికొకరు అర్థం చేసుకున్నారు. అలాగ, రామదాసుగారి కుటుంబానికి, మా కుటుంబానికి వీడని బంధం అనుకుంది, రామదాసుగారి కొడుకులిద్దరూ- ఒకరు నెల్లూరులో, మరొకరు విజయవాడలో ప్రభుత్వోద్యోగాలు చేస్తున్నారు. వాళ్ళకూ సాంప్రదాయ కుటుంబాల్లోనే పిల్లలు దొరికారు. కేవలం గత చరిత్రనాధారంగా తీసుకుని పిల్లలనివ్వటానికి సాహసించిన వియ్యంకులు కాబట్టి కట్నాలకలాపము లేదు. కల్యాణాలు గుట్టుకు అంతస్థుకు తగ్గకుండా జరిగిపోయినయి.

రామదాసుగారు అప్పుడప్పుడు జీవితంలో తను చేసిన దొరపాట్లు యేమైనావున్నాయేమోనని తర్కించుకునేవారు. మా నాన్నగారిని ముందేసుకుని- 'శేషయ్యగారూ, నా చరిత్రంతా మీరు తెలుసుకున్నారు. నాలో ఏ మయి నాలోపొలున్న పేమో చెప్పవయ్యా?' అని మనసు విప్పి అడిగేవారు. మా నాన్న నవ్వి- 'జీవితమంటే మీకు తెలిసినంతగా, నేను తెలుసుకోలేదు. నేనేం దోషాలు ఎన్నగలను చెప్పండి...' అనేవాడు. ఆ సమయంలో రామదాసుగారు అనుభవించేతృప్తి అంతాఇంతాగాదు. జరిగినదానినంతటినీ ఒక్క తృటిలో మరిచిపోయి, లోకాభిరామాయణం లోకి దించేవారు సంతోషమను. అదంటే చెవి కోసుకునే మా నాన్న ఫలానా తాలూకాఫీసు గుమాస్తా తప్పుడు చర్య దగ్గరినుంచి, ఫలానా జిల్లా కలెక్టరు దుండగాల వరకూ చర్చించి, ఆకలపుతున్నట్లు తెలుసుకుని, బావి చెంత కరిశే వారు స్నానానికి. నాళ్ళిద్దరి స్నేహం శుక్లపక్షపు చంద్రుని రీతిగా వృద్ధి చెందింది.

... ...

కాలచక్రం గమ్యాన్ని చెకుక్కుంటూ పరుగిడుతున్నది! దశ సంతాబ్దాలు గడిచిపోయాయి!!

రామదాసుగారి పెద్ద కుమారుడు సూర్యం, తన పెద్ద కుమారుడైన సత్యాన్ని చదువుకు తాతగారివద్దకు పంపాడు. అప్పుడు నేను సెకండు ఫారం చదువుకున్నాను. మనుమడయినంతమాత్రాన తాతగారివద్ద సత్యానికి మితిమించిన చనువులేదు. నాయనమ్మ దగ్గర హద్దుమీరి ప్రవర్తించటానికి వీలులేదు. రామదాసుగారు పిల్లలను అదుపాజ్ఞలలో వుంచడంలో సిద్ధహస్తుడాయె! ఆయనంటే నాకు భయమే! అదిక్రమేణా భక్తిగా మారింది, నాలో నవచైతన్యం కలిగించింది. దాంతో నా జీవితమే కొత్త పుంతలు తొక్కింది. హేమంత శీతలమయినా, తెల్లవారుఝామున నాలుగింటికిలేచి, చన్నీళ్ళ స్నానం చేయాలి. పుస్తకముచేత బట్టాలి. రాత్రిపూట సత్యం నాదగ్గరే చదువుకుని, నా పక్కలోనే పడుకునేవాడు. అందుకు రామదాసుగారుగాని, ఆయన సతీమణిగాని అభ్యంతర పెట్టలేదు. ఆనాటినుంచీ సత్యమంటే నాకోరకమైన మమత! వాత్సల్యం! ఆత్మీయత! అనుబంధం! అంతకన్న వివరంగా చెప్ప సాధ్యం కాదు. ఎక్కడికెళ్ళినా, నీడలా వెంటాడేవాడు సత్యం. అప్పుడప్పుడు విసుగుపుట్టి నాలుగుదంచినా కళ్ళుతుడుచుకుని, చారలు కనిపించకుండా నీళ్ళుపెట్టికడుక్కుని, దుఃఖం పుపళమించేవరకూ ఎక్కడన్నా కాలక్షేపంచేసి, ఇంటికొచ్చేవాడు. తాతగారితో చెప్పేవాడుకాదు. ఆరాత్రికి నాదగ్గర చదువుకునేందుకు రాకుండా వుండేవాడూకాదు. తొందర పడ్డానేమోనని ఆపసివాణ్ణిచూచి నా గుండెలు మూలిగేవి! అప్పటి కదంతే!

మరో నాలుగేండ్లలో నాస్కూలు ఫైనలయిపోయింది. కాలేజీలో చేర్పించాడు నాన్న. రామదాసుగారు ఆనందిస్తున్నాడు మనుమడు చదువులో ఎక్కుతున్నాడనేనరికి. మనుమడు వృద్ధిచెందుతుంటే ఏతాతగారు హర్షింపరు? ఏ తాతగారు దీవింపరు?

కాలేజీప్రవేశంతో నాజీవితంలో క్రమశిక్షణ చెదిరిపోయింది. మొట్టమొదటి దురలవాటు సిగరెట్ పీల్చడం! దొంగచాటుగా రోజుకు రెండన్నా ఎగరేస్తున్నాను. ఆతర్వాత మిత్రుల ప్రోద్బలంతో, క్లాసులు ఎగ్గొట్టి సినిమాలకు వెళ్ళటం... వదిలేళకు ఇంటిదగ్గర హాజరుకావడం! మొదటేడంతా అదీ నాదినచర్య! ఏం సాధాలు చెప్పారో, అనలు ఏవీ నబజ్జట్టులుంటయోకూడ తెలియని పరిస్థితికి వచ్చింది నా దుష్ప్రవర్తన! నా జీవితనాన్నిగురించి చెప్పకోవడమంటే నాకెంతో ఇష్టం! అందువల్ల నమాజానికి కొంతయినా ప్రయోజనముందని నాఆశ!! నన్నుచూచి ఏ ఒక్కడయినా బాగుపడాలని నా ఆకాంక్ష!!!

ఎలాగైతేనేమి రెండేళ్ళు పూర్తిజేసి, ఇంటర్ ఫెయిల్ అనిపించుకున్నాను. పెద్దల ఆక్షింతలు అధికంగానే చల్లించుకున్నాను. రోషకలగటానికి బదులు నన్ను మౌనం ఆవహించింది. ఎవరేమన్నా 'మౌనం'! గుండెల్లో బాకులుదూర్చి తొలుస్తున్నట్లు, శరీరాన్ని వేడి కమిడినూనెలో ముంచినట్లు నరకమనుభవించాను గాని రోషపడి, మళ్ళీ పుస్తకాన్ని ముట్టలేకపోయాను. నిమిటి నాలో అంత బలహీనత? ఎందుకంత పిరికితనం? నావరకు నేను బోధపరుచుకోలేక, కాలం ఎటు తిప్పితే అటు ఒరుగుతూ ఒక ఏడాది కాలాన్ని శూన్యంగా గడిపిన అనంతరం, మెడబట్టినట్టారు హైదరాబాదుకు. ముందేచెప్పాను గదూ! నన్నకారు వుద్యోగంలం కించుకుని నేనూ బ్రతుకుతూనే వున్నాను. అబ్బాయి హైదరాబాదులో వుద్యోగం వెలగబెడుతున్నాడని కావలసినవాళ్ళంతా... గత్యంతరం లేకనే అనుకోండి... కాణా ఎత్తేసి వచ్చారు.

... .

మరో రెండేళ్ళకాలం వెనకబడిపోయింది! రామదాసుగారి వంశానికి మకుటంవంటి రామదాసుగారు తిరుగుతూ, తిరుగుతూనేశ్రమలేకుండా స్వర్గస్థులైనారన్న వార్త మమ్ము లెంతగానో ఖేదపెట్టింది. మా నాన్న ఆయన రూపాన్ని, మాటలను మాటిమాటికీ స్మరణకుతెచ్చుకుని మూడు నిండు పగళ్ళూ, రాత్రులూ నిద్రాహారాలుమాని మథనపడిపోతే, నేను ఆయనకు తోడిన వేదాంతం బోధించవలసి వచ్చింది. రామదాసుగారిని మా నాన్న "అమృతుడు" అని అంటూవుంటారు. ఆయన వ్యక్తిత్వానికి మా నాన్న పెట్టిన పేరు చిరస్థాయిగావుంటుందనటంలో సంశయము లేదు. రామదాసుగారి భార్య సూర్యం దగ్గరికి చేరింది. తన స్కూలుఫైనల్ రిజల్టు చూడకుండానే కాలం తీర్చుకుపోయిన తాతగారిని మరవలేక, సత్యము రెండు రోజులు మంచమెక్కినట్లు తర్వాత తెలిసింది. నిజమే. రామదాసుగారి అజమాయిషీ లేకుంటే, సత్యం ఆ పరీక్ష ప్యాసయివుండేవాడు కాదు. తాతగారి మరణంతో సత్యం మారిపోయాడని నేనెరుగను కాని, ఇంటర్ కోసం హైదరాబాదుకు వచ్చినట్లు, మహాత్మా గాంధీ రోడ్డులో గది తీసుకున్నట్లు తెలిసింది సూర్యంగారి పుత్రరమ వల్ల. జీవితంలో ఎంతగా చెడిపోయినా, పున్న చిన్న నాకరీ, నన్నోమనిషిగా నిలబెట్టింది సమాజంలో. వ్యక్తుల హృదయాల్లో 'వాడూ ఫరవాలేద'న్న భావము నాటుకుంది; ఎలాగా అంటే, సూర్యంగారు నాకు జాబు వ్రాశారు...'మా సత్యాన్ని కాస్త అజమాయిషీ చేస్తుండుమ'ని. ఆయన కోరికను పురస్కరించుకునే, ఈరోజు అడ్రసు పట్టుకుని వెతుక్కుంటూ వెళ్ళి సత్యాన్ని..సిగరెట్ త్రాగుతున్న సత్యాన్ని చూచి, స్తంభించిపోయాను. ఐనా, చెప్పవలసిన నాలుగు మాటలు చెట్టు పోకుండా చెప్పి, గృహోన్ముఖుడనయ్యాను.

అవతల ఎవరన్నా చచ్చినా, మనం అన్నం మానుకోనట్లు, ఆలోచనల రద్దీ అమితంగావున్నా, అర్ధగంట కాగానే చప్పున టికెట్టూ తీసుకున్నాను...లోకల్‌లో కొంపజేరాను. జీవితంలో ఎన్నికష్టాలన్నా ఎదురవనీ, నీవుమటుకు ముందుకు... మరీ ముందుకు వయనించు..... అప్పటినుంచీ నేనెరిగిన జీవితసత్యం అది. దాన్ని నేను నమ్ముకున్నాను. జీవితంలో దీకటినే చూస్తానో, వెలుగులోనునిగేపోతానో కాలం నిర్ణయిస్తుంది. కల్లోలమయమైన నాజీవన సముద్రంలో రవంత ప్రశాంతత! దిక్కుతెలియని నాజీవిత గమనానికి అతినన్నని పూలబాట!!

నరిగా మూడు నెలల తర్వాత మళ్ళీ ఒకసారి సత్యాన్ని కలవాలనే కోరిక జనించి, వెళ్ళాను. బాలు కుర్చీలో పడుకుని సిగరెట్ దమ్ము తీస్తున్నాడు. చేతిలో చార్‌మినార్ పేకట్టువుంది. చాన్నిబట్టి సత్యం ఎంత నెడిపోతున్నాడో అర్థంచేసుకోవటానికి, అర్థం చేసుకుని ఆగ్రహావేశాలు నాలో పుట్టుత్తున పొంగటానికి ఎంతో సేపు పట్టలేదు. "సత్యం" అని గొంతెత్తి అరిచాను. ఉలిక్కిపడి లేచాడు, సిగరెట్ డబ్బాను పక్కలో దోపాడు. 'రామూర్తీ, రా...' అని ఆహ్వానించాడు నన్ను. సిగరెట్ త్రాగడమే కాదు, అందులో ప్రావీణ్యంతోపాటు, దొంగ పట్లుకూడా నేర్చాడు సత్యం! అతని పతనానికిదినాంది!! నా బాధ చెప్పలేనంత పెరిగిపోయింది! కోపం ప్రతి తప్పింది!! నీను కుర్చీలో కూర్చుంటూ సత్యాన్ని ప్రక్కనే కూర్చోమని సైగజేసి, రెండు నిమిషాలు నిశ్శబ్దానికి తావిచ్చాను. నా మనస్సు చల్లబడ్డది. సత్యం మౌనంగా కూర్చున్నాడు. అనంతరం- నిశ్శబ్దాన్ని చీలుస్తూ- కంఠంలో మార్దవాన్ని మేళవించి- ముఖంలో విచారము ప్రకటిస్తూ- నేత్రాల్లో బాధను కూడ తీసి- అర్థగంట చెప్పాను.

'సత్యం! జీవితంలో మనిషి బాగుపడటానికి ఒకే ఒక తరుణం వుంది. అవకాశమనేది ఆ తరుణాన్ని అంటిపెట్టుకుని వుంటుంది. ఆ తరుణంలో, ఆ అవకాశాన్ని సరర్థకం చేసుకుని, జీవితంతో సరసమాడితే, భవిష్యత్తు నిప్పల కుంపట. బ్రతుకు నంపేటబెబ్బకు సాగే ఇనుపముక్క! అర్థం చేసుకో సత్యం!

మీ తాతయ్య దాటిపోనానే నీకింత స్వాతంత్ర్యం ఎవరిచ్చారు? సత్యం! ఇంకా మీ తాత బ్రతికే వున్నాడు. మీ తాతయ్య జీవితం నీ కళ్ళముందుకు రప్పించుకుంటూ వుండు! ఆయన గంభీరవిగ్రహాన్ని మనసులో ప్రతిష్ఠించుకో! కత్తిలాంటి తాతయ్య నేర్పిన క్రమశిక్షణ అంత తేలిగ్గా భంగపడితేఎలా? సత్యం!మీతాతయ్య విన్ను అదృశ్య రూపంలో పరీక్షిస్తూనే వుంటాడు! ఏనాడు నీవు అక్రమంగా ప్రవర్తిస్తే ఆనాడు నీ గుండెలమీద పీఠం వేసుకుని కూర్చుని...నరకాన్ని రుచిచూపిస్తాడు జాగ్రత్త!'

సత్యం చెక్కిళ్లు దుఃఖంతో ఎర్రబారినయ్! తాతయ్యను మాటిమాటికి తలపుకు తెచ్చేవరకల్లా, నిలువునా నీరసించిపోయాడు సత్యం! యీ ఇంటర్ ఫెయిల్ కాండిడేటు నాకు చెప్పేదేమిటా అన్నభావం అతడిలో వుంటే వుండవచ్చునేమోగాని, తాతయ్యను అడ్డంపెట్టి లెక్చరియ్యటంతో నాపరువు దక్కింది. సత్యం మరీ పసివాడిలాచొక్కాతేకళ్లుతుడుచుకుని ఎగచిదాడు. నిజంగా, నేనంటే సత్యానికి భయభక్తు లున్నయనిపించింది ఆ సమయంలో. కాసేపు గాలి పీల్చుకున్నాను.

'సత్యం, క్వార్టర్లీ పరీకలయిపోయినవిగామోలు, మార్కులు ఎలా వచ్చాయి?' అని అడిగాను.

మాట్లాడకుండావెళ్ళి ప్రోగ్రెస్ తీసుకొచ్చాడు సత్యం. చూచాను, ఏడవాలో,నవ్వాలో అర్థంకాలేదునాకు. ఒకటి, రెండుమార్కులుకూడ సాధించిన సత్యం అల్పత్వానికి విచారించడమే నబజనిపించింది.మళ్ళీ కోపమూ వచ్చింది.

'సత్యం! ప్రోగ్రెస్ అంటే అర్థమేమిటన్నాను.' సత్యం అయోమయంగా చూచాడు.

'చెప్పవోయ్! కనీసం మాటకు అర్థమన్నా తెలుసా?' అని యింకాస్త చురుకుపుట్టాలని ప్రశ్నించితే, అమాత్రం అర్థం తెలీని బుద్ధాయిని కాదు మూర్తీ అన్నట్లు- 'అభివృద్ధి' అని ముక్తసరిగా జవాబిచ్చాడు. ఒకవైపు విచారం ముసురుకుంటున్నా, నవ్వలేక నవ్వేశాను! అనవ్వులో ఎంతో అవహేళన ధ్వనించాలని, అతని గుండెల్లోకి దూసుకుపోవాలని ప్రయత్నించానుకూడ.

"అభివృద్ధి"అని మాటకు అర్థం చెప్పకోవడంగాదు సత్యం నీ జీవిత లక్ష్యం! నీజీవితం రోజురోజుకు ఎంత అభివృద్ధిని చూరగొంటున్నది....అని నీకైనీవు ఆత్మ విమర్శ చేసుకోవాలె! నా 'అభివృద్ధి' నిరోధక శక్తులేమిటి? ఆ శక్తుల్ని ఎలా నిర్మూలించాలి?అని నీవెన్నడయినా మనసుపెట్టి ఆలోచించావూ?" 'లేదు'

"సిగ్గులేదూ? సమాధానం చెప్పటానికి"... సత్యం అపాదమస్తకం కంపించి పోయాడు.

"ఏం కోపమొచ్చిందా? వచ్చినా నన్నేం చేయగలవు సత్యం? చిన్ననాటి స్మృతులు మనోనేత్రం తెరిస్తే కనబడుతాయి! మెత్తగా తన్నేవాణ్ణి జ్ఞాపకం లేదూ? ఒకవేళ నీవు నామీదకెగబడినా, బుద్ధిచెప్పగలశక్తి నాకుంది గనుకనే, మంచి మాటలు చెప్పటానికి వచ్చాను..." ఇక అంత మారిపోనిం తర్వాత నాకక్కడ నిలవబుద్ధికాలేదు. లేవటానికి ప్రయత్నించాను. కటక్కున నాచేయి పట్టుకున్నాడు సత్యం.... ఏడిచాడు.

'మూర్తీ, నీవుచెప్పిందంతా అర్థం చేసుకున్నాను. మంచిగా వుండటానికి ప్రయత్నిస్తాను'అన్నాడు. నాఆనందానికి మేరలేదు. ఏమని వర్ణించను? నా మాటలు సత్యంలో విపరీతమైన పరిణామాన్నితీసుకొన్నదని వూహించనైనాలేదు. అసలు నామాటలు శ్రద్ధగా వింటాడన్న నమ్మకమే లేకుండె! అతడెదురుతిరిగి, పొమ్మంటే నేను చేయగలిగిందేముంది? కొట్టే అధికారము నాకులేదు. ఎంతప్పటికీ మాటలతో మార్చటానికే విశ్వప్రయత్నం చేయాలనుకున్నాను...చేశాను. ఫలితము కళ్ళారా చూచాను. నేను కోరిందీ అదే!

సత్యం తగ్గిపోవడం గమనించి నేను విజృంభించదలచాను. అదును లోనే విత్తనం వేయాలి కాబట్టి, నాకు తోచిందంతా కక్కేసి, నాకున్న స్వల్ప బాధ్యతను తీర్చుకుందామన్న ఆరాటము ఎక్కువైంది.

"సత్యం!, వెనకటికి మీ తాతగారు వెళ్ళదీసిన దర్జా జీవితం, పరువు, ప్రతిష్ఠలు నీకు తెలియనివి కావు. ఆయన దాటిపోయారు. అస్తిలేకపోయినా, మీ నాన్నా, బాబాయి వుద్యోగాల్లోవుంటూ, గతానికి తలవొంపులు తేకుండా అతి జాగ్రత్తతో మసులుకుంటున్నారు. జాగ్రత్తగా వినుసత్యం! మీ కుటుంబానికి నీవు పెద్దవాడివి. ఇంకా తమ్ముళ్ళు, చెల్లెళ్ళువున్నారని, వాళ్ళ జీవితాలు సంపూర్ణంగా నీ మీదే ఆధారపడివున్నవనీ మరిచిపోకూడదు. మీ నాన్న వుద్యోగం చేస్తున్నాడంటే, డబ్బు మూటగట్టుతున్నా డనుకుంటున్నావేమో! పెట్టి భ్రమ! కేవలం జీవితాల్ని కాపాడుతున్నాడు! మర్యాద కోసం, నీ మీద ఆశలన్నీ నిలిపి- కళ్ళల్లో వత్తులను వేసుకుని ఎదురు చూస్తున్నాడు. నీ చెల్లి బంగారు తల్లి! ఆ అమ్మాయి అందచందాలకు, గుణగణాలకు తగిన భర్తను కూర్చవలసిన భారం నీ మీదవుంది. తమ్ముళ్ళను ప్రయోజకులను చేసి, పితృస్థానాన్ని పొందవలసిన అర్హతను చెడగొట్టుకుంటే లోకం దుమ్మెత్తిపోస్తుంది. పాడు లోకానికి వెరవటం ఎందుకు? వంశం అప్రతిష్ఠపాలయి, వ్యక్తులు చెట్టుకొకరు- పుట్టకొకరు అయిపోతే, అప్పుడు బాధపడి ప్రయోజనముండదు. ఆలోచించు...." అని నేను ఇంటికొచ్చేశాను.

... . —

సత్యం సంగతి సూర్యంగారికి తెలియబరచాలా, వద్దా అన్న సందిగ్ధంలో పడింది మనసు. తెలియజేసినందువల్ల కేవలం అయన్ను బాధపరచడమే అవుతుందేమో! చదువుమానుకుని ఇంటికి తమ్మని జాబువ్రాస్తే? నేను చేసిన ప్రయత్నము అంతా విఫలమయినట్టే! అంతేకాదు, సత్యాన్ని ఏగుమస్తాగానేచేర్చి, గాను గెద్దులా తయారు చేస్తే ఆ పాపము తనకు చుట్టుకుంటుంది. కుటుంబం విచ్ఛిన్నమైపోతే, రామదాసుగారి ఆత్మశాంతికి అంతరాయం కలుగుతుంది. నేను కృతజ్ఞత తెలియబరచటానికి బదులు,కృతఘ్నుడనైపోతాను. నాకు జీవితంలో శాంతివుండదు.

వెనువెంటనే మరో శంక పొడసూపింది! సత్యం.... హృదయములోనుంచి పశ్చాత్తాపం వెలువడిందా, లేక నా ప్రసన్నత కోసము, మెప్పుకోసం నాటకమాడాడా? నన్నుయెక్కువగా కలవరపెట్టిన సమస్య అది. కాని, సత్యం నాటకమాడలేదని అంతరాత్మ చెబుతున్నది. ఏదో విధి అతణ్ణి పట్టి చూచి, పెడమార్గం పట్టించిందేతప్ప, సత్యానికంతట మనోధైర్యంగాని, టలారితనం చేయగల నేర్పుగాని లేదని, అతడితో నాకున్న విశేషమైన పరిచయంవల్లధ్రువపరుచుకున్నాను. పోనీ, పరిస్థితి చెయిదాటిపోయినప్పుడే కబురంపవచ్చుననిపించింది. అంతలో ముంచుకుపోయేదేముంది? ఒకసారి అవకాశమిచ్చి చూడటము ధర్మం కదూ!.

ఆమీదట ఆరు నెలల వరకూ, నాకు అటు పోవటానికి మనస్కరించలేదు. ఎందుకో చెప్పలేను! మనసులో వ్యధపడుతూనే, నిగ్రహించుకోవడం శ్రేయస్కరమనిపించి ఆ పని చేశాను.

ఇంటర్ ఫలితాలు తెలిసిన మరునటి రోజు సత్యం దగ్గరికెళ్ళాను. పస్టియర్ ప్రమోట్ అయినట్లు ఆనందంగా వెల్లడించాడు. అతడి మోమూపై క్రొత్త కాంతులు తారాడినయ్! కమ్మని నవ్వులు మొగ్గలు తొడిగాయి! 'భగవంతుడా, సత్యం జీవిత నిర్మాణంలో నా పాత్ర ఔచిత్యం భంగపడకుండా కాపాడు స్వామీ' అని మనసులో వేయిసార్లు అయినా ప్రార్థించాను. సత్యమంటే నాకావిశ్వాసం కుదిరిపోయింది. తప్పక సత్యం, జీవిత సత్యాన్ని తెలుసుకున్నాడనే పొంగిపోయాను ఆక్షణంలో.

నాతో ఏమో అనాలని సత్యం మనస్సులో వుద్దేశపడుతున్నాడు. కాని, బిడియపడుతున్నాడు. అతడు యేమి చెప్పాలనుకుంటున్నాడో నేను గ్రహించి, అప్పుడే కృతజ్ఞత స్వీకరించటానికి మనసొప్పక- 'సత్యం మొదటి సంవత్సరం కాబట్టి ఏదో ప్రమోట్ చేశారు దయదలచి. సెలవుల్లో ఇంటికి పోకుండా మంచి పని చేశావు. కష్టపడి, మిగిలిపోయిన పార్టన్ను కవర్ చేసుకుంటేనేతప్ప, ఇంటర్ వెళ్ళదీయలేవు. అది ప్యాస్ అయితేనే, బి. ఏ. .... అలా నీకు చేతనయినంత వరకూ విద్యలో పై శిఖరాన్నందు కోవటానికి ప్రయత్నించాలి! మానవ ప్రయత్నానికి అసాధ్యమయింది లేదు....' అంటూ, అంతా అనుభవపూర్వకమైన నిజాలు కాకపోయినా, పుస్తకాల్లో చదివింది కూడ కొంత బోడు చేసి గంభీరంగా చెప్పాను. నన్నో మహాఋషివుంగవుడిలా తలంచాడు సత్యం. అరిండ్ల కృతం ఇంటర్ తప్పి, వాజమ్మలా బజార్లు తిరిగిన యీ మూర్తి, యిన్ని విషయాలనెప్పుడు జీర్ణించుకున్నాడా అని ఆశ్చర్యపోయాడు. అతడు నాకు నోటాత చెప్పలేదుగాని, గ్రహించుకున్నాను.

"వస్తానోయ్!" అని బయల్దేరాను. అతడూ చొక్కా వేసుకుని నా వెంటే స్టేషన్‌దాకా వచ్చాడు- రైలుకు 15 నిమిషాలు వ్యవధివున్నదంటే, కాఫీ సేవిద్దామని అయ్యరుగారి దళ్ళనము చేసుకున్నాం. కాఫీకి సత్యం అర్థరు యిచ్చాడు. వేడివేడి కాఫీ కడుపులో పడగానే, నా జిహ్వ సిగరెట్‌ను వరించింది. కాని సత్యం ఎదటున్నాడు! చచ్చినట్లు కోరికను చంపుకుని,బిల్లు నేనే చెల్లించి, బయటపడేసరికి రైలుకింకా ఓ ఐదు నిమిషాల వ్యవధి మాత్రమేవుంది. సత్యాన్నుటు బస్సు ఎక్కించి, నేను వెళ్ళి లోకల్లో పడ్డాను. మనసులో ఆలోచన లేదు! మస్తిష్కంలో వణుకు లేదు. అర్ధగంట బ్రహ్మాండమైన నిద్రి పట్టింది. అల్లాంటి నిద్రి మళ్ళీ యీనాటికి పట్టలేదు.

....

కాలానికి వేగం హెచ్చింది! నాకలా అనిపించింది!! చూస్తూ, చూస్తుండగానే సత్యం కాలేజీలో లెక్చెరరయి పోవడం నాకేగాదు, ఎవరికైనా విచిత్రమనిపిస్తుంది. చిత్రమో, విచిత్రమో, మానత్యం లెక్చెరర్ అయినాడంటే నాకంతో గర్వకారణంగా వుంది. నాతమ్ముడుగాదు,అన్నకొడుకుకాదు.. అధవా మేనల్లుడూకాదు.... అయినా సత్యం లెక్చరరయి, ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే సూత్రకారుడయిపోయాడంటే నాకు చాల ఘనంగానేవుంది. ఇంట్లోవాళ్ళకే గాక, నేను మిత్రుడనుకున్న ప్రతి ఒక్కడికీ సత్యం శౌర్యం గురించి వర్ణన్నకొద్దీ వుపన్యానమిచ్చేశాను.

అలా సత్యాన్ని గురించి బాకావూది ఏడాది నిండిందో లేదో- చెల్లెలి వివాహానికిరమ్మని శుభలేఖ పంపుతూ, ప్రత్యేకించి జాబువ్రాశాడు. వరుడు కూడా యం. ఏ. ప్యానయి సహాధ్యాపకుడుగావుంటున్నవాడేనట!,ఇక్కడి ప్రాముఖ్యంలేని చిన్నవిషయం చెబుతాను! పాకూ పెళ్ళయింది! పెళ్ళాం కాపురానికొచ్చింది! స్కూలు ఫైనల్ నర్టిఫికట్లకు తోడు యింకో నర్టిఫికెట్ సంపాదించానన్న తృప్తిమటుకు పెండ్లయిన ఏడాదికి కలిగింది!.

సత్యం చెల్లెలు వివాహానికి నతీమణితో సహా వెళ్ళాను. అంటే, నా పుత్రతత్వాన్ని సత్యం బంధుకోటికి పరిచయం చేశాడు. అబ్బ! మావాడి నవ్వులు చూస్తుంటే, చింతపూత రాలి నోట్లో పడుతున్నట్లే లొట్టలు కొట్టలేక ఇదైపోయారు బంధుమిత్రులు.

పిలిచాడు గదా అని వెళ్ళినవాణ్ణి వాతంరోజులు తిష్ఠవేసుకొని, కదల్లేదు. రామదాసుగారి కాలంలో వెలిగిపోయిన వైభవం, హుందాతనము, దర్జా, ఆరోజు అక్కడ కదనుత్రొక్కినట్లనిపించింది. సత్యంలో రామదాసుగారిని, ఆయన తీవిని దర్శించానుగాని, అంతకన్న నేను ఆశించింది లేదు.

....

కష్టాలను చెప్పుకోవడం మినహాయిస్తే, మరు సంవత్సరంలో మా యింట్లో కలిగిన పరిణామమేమిటంటే, మా పెద్దబ్బాయికి తమ్ముడు పుట్టాడు. నా జన్మ తరించింది! ఇంకేం, ఇద్దరు అఖండులయిన కొడుకులుండగా, కూర్చుని చార్‌మినార్ సిగరెట్లు నెన్నిటినయినాకాల్చి పారెయ్యొచ్చు! బారసాల రోజు సాయంత్రం, అమ్మలక్కలంతా హడావుడి చేస్తుంటే, బజారువాకిట్లో అరుగుమీద కూలబడి మా వంశోద్ధారకులను గురించి ఆలోచిస్తున్నాను. అంతలో ఆలోచనలను తెంపేస్తూ, పోస్టుమన్ ఓ కవరు తెచ్చి ఇచ్చాడు! అది సత్యం వద్దనుంచి వచ్చింది! బరువుగావుంది.

ఛప్పున లేచి నా గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకుని టేబిల్ ముందర కుర్చీలో కూర్చొని ఉత్తరం చదవ ప్రారంభించాను.

'శ్రీ మూర్తిగారికి,

మీకు లేఖవ్రాయడం నాజీవితంలో యిదే ప్రథమం! ఈజాబు వ్రాయటానికి ఒక విశేషముందని చెప్పటానికి ఆనంద కలుగుతోంది!

మొన్నీమధ్య జరిగిన ఐ.ఏ.యస్. పరీకలో నన్నొక అభ్యర్థిగా ప్రశ్నిత్వం ప్రకటించింది. కొద్దికాలంలో నేనూ ఒక గెజిటెడ్ ఆఫీసరు కాబోతున్నాను. ఇంతకంటే నాజీవితంలో సాధించవలసిందేముంది మూర్తిగారూ? ఇల్లాంటి మధురాతి మధురమైన నన్నివేళాన్ని జీవితంలో చూడాలని ఆశపడ్డందుకు, భగవంతుడు నాకు నిరాశనుకలిగించలేదు. మా తాతగారు నూరెకరాల భూమి ప్రాపకంతో పోషించిన దొరతనాన్ని, అంతకు నూరురెట్లు మిన్నగా పరిఢవిల్ల జేస్తాను. అయితే నేనినాడు ఇంత వుచ్చదశలో వుండటానికి కారణ భూతులైన మరో మహానుభావుడున్నాడు. ఏ రీతిన కృతజ్ఞత తెలుపుకోవాలో అర్థం కావటంలేదు. ఏ రూపేణ సత్కరిస్తే ఋణవిముక్తుడనవుతానో నా వూహకు అతీతంగావుండిపోయింది. ఐనా, సర్వవిధాల ఆ మహానుభావుడి ఋణం తీర్చుకుని ధన్యుడనౌతాను. ఇంతకూ, ఆ మహానుభావుడెవరో చెప్పకపోయినా దోషం కాదనుకుంటాను.

భవదీయ

సత్యం,.

ఉత్తరం ముడిచాను. ఎదురుగా వున్న అద్దంలో ప్రతిబింబం కన్నీరు కారుస్తూంది!.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

20-7-1958 ఆదివారమునుంచి 26-7-1958 శనివారము వరకు

గ్రహగతి:- మేషములో కుజ, కేతువులు - మిధునములో శుక్రుడు- కర్కాటకములో రవి 20 వరకు బుధుడు - సింహములో 20 నుంచి బుధుడు - కన్యలో 21 వరకు గురుడు - తులలో రాహువు 21 నుంచి గురుడు - వృశ్చికములో శని - సింహ, కన్యా, తులా, వృశ్చికములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని లోకులచేతులో తేలికతనము, ఖేదము, ద్వగుణీకృతభీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 20 వరకు శుభం 20 నుంచి దరిద్రదశ 21 వరకు ఇనుమడించిన దుఃఖము 21 నుంచి ఆరోగ్యము. 21, 22, 23, 24 తేదీలు మంచివి. అశ్విని- నూతన వ్యాపార ప్రయత్నము. 21 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 25 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము, భరణి - నూతన కార్యారంభము. 21 బంధుదర్శనము, ధనలాభము. 25 బంధుదర్శనము వర్తకజనస్నేహము. 26 ఇష్టమిత్రగోష్ఠి, పశోద క్రీడాసక్తి. కృత్తిక-మిత్రజన సహాయము 22 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూలత 26 బంధుదర్శనము అన్యస్థలనివాసము, ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర, 1,2 పా.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. అదృష్టమము కలిసి వచ్చేకాలము. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని క్లేశము, దండుగలు, సంతాపము సంప్రాప్తమవుతవి. 20 వరకు వ్యయము 20నుంచి శుభము 21వరకు ఇనుమడించిన సంపద 21 నుంచి దుఃఖము. 23, 24, 25, 26 తేదీలు మంచివి. రోహిణి - సంగీత సాహిత్య నరసనల్లాపములయందు ఆసక్తి. 22 బంధుదర్శనము ఆధిక వ్యయము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. 26 బంధుదర్శనము, ధనలాభము. మృగశిర - పరిస్థితులు మారుట 22 బంధుదర్శనము కలసి వచ్చిన పని చెడుట 23 ఇష్టమిత్రగోష్ఠి, కృషివిషయమై ఆలోచన.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర,

పునర్వసు1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని హాని, భీతి సంప్రాప్తమవుతవి. 20 వరకు లాభము 20నుంచి వ్యయం 21 వరకు ఇనుమడించిన వ్యయము 21 నుంచి సంపద. 20, 26 తేదీలు మంచివి. ఆర్ద్ర- నీచజనస్నేహము. 23 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, ఇష్టమిత్రగోష్ఠి, నీచకార్యప్రీతి. పునర్వసు- విచిత్రవస్తులాభము 23 బంధుదర్శనము, పుణ్యకధాశ్రవణము 24 ఇష్టమిత్రగ

6 వ సంయుక్త వారము

ప్ర తి భా చి త్ర ం

దొంగలున్నారు - జాగ్రత్త



నటవర్గము :- * జగ్గయ్య, * జి. వరలక్ష్మి, * గిరిజ, * హేమలత, * గుమ్మడి, * చదలవాడ, * సీతారామ్, * రాజనాల, * రమణారెడ్డి, * సి. యస్. ఆర్, * బాలకృష్ణ, * శివ రావు.

కమల్ & ప్యారడైజ్

హైదాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-0, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

(CIMA) పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము

వినోద ప్రొడక్షన్స్ వారి

* మహాదేవి *

తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. సి. రామ్‌చందర్.

రీగల్ హైదాబాద్. సెలెక్టు బొల్లారమ్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9-30 గం॥

మరియు రాధాకృష్ణ- మహబూబ్‌నగర్.

Cima పూర్ణా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

పీపుల్ పిక్చర్స్

* మిస్‌తుఫాన్ మెయిల్ *

తా॥ రూప్‌మాల, సమర్ రామ్, హబీబ్, అజీమ్, రాజేంద్ర కపూర్, డాగ్ మోతి.

సంగీతం: రాజ

దర్శకత్వం: బి. జె. పాటిల్.

చిత్రా - సికింద్రాబాద్.

(Trupix)

7 వ మహత్తర వారము.

సిప్పి ఫిల్మ్స్

12,0' CLOCK

(REVISED) (12 గంటలు)

తారాగణం: గురుదత్, వహీదారెహమాన్, శశికళ, రహమాన్, టమ్ టమ్, హెలన్, జానివాకర్.

అశోక్- హైద్రాబాద్.

నేడు 3-30 గం॥ మ్యాటినీ.

(Trupix) విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారము

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్‌ఖోస్లా నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్.

(గెస్టారిస్టు)

ప్రభాత్ - హైద్రాబాద్.

అజంతా- సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix)

రేడియో

హైద్రాబాద్

సోమవారం, జూలై 21

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 డి. శంకరబాయ్: హిందూస్థానీ గాత్ర సంగీతము 7-30 సుభాన్ ఖాన్: తబ్లా 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 సుభాన్ ఖాన్: తబ్లా 9-00 ప్ర సార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ (ఎ.భ), 1-00 వాద్య సంగీత్ (భ), 1-10 గానలహరి (భ), 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్ (ఎ.భ) 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామ సీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ అతడు-ఆమె రూపకము రచన: రేఖాసుందరి 7-30 వింతధోరణులు: ప్రతిదానికీ ఆశ్చర్యం ప్రసంగము 7-40 చిత్తగించవలెను. త్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 శాస్త్రీయ వాద్యసంగీతము (ఎ భ), (విజయవాడ నుండి రిలే) 8-00 విశ్వవీణ సంగీత నాటిక (విజయవాడనుండి రిలే) 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ్ సంగీత్(ఎ.భ), 9-45 డి.శంకరబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము 10-00 సుభాన్ ఖాన్: తబ్లా 10-15 డి.శంకరబాయ్ హిందూస్థానీ గాత్రసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, రామా నీవేగాని-నారాయణి (ఆది) 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని: త్యాగరాజస్వామి సంకీర్తనలు (ఎ-భ) 7-00 తె-వా, 7-15 శాస్త్రీయ సంగీతము (హైద్రాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (భ), 1-30 శాస్త్రీయ వాద్యసంగీతము(భ), విలాయత్ ఖాన్: సితార్ అలీ అక్బర్ ఖాన్, రవిశంకర్: సరోద్, సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్యార్థులు 2-20 ఉన్నత పాఠశాలకుల 2-50 వయొలిన్: నిలయ విద్యార్థులు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వింతధోరణులు: ప్రసంగం 7-40 శాస్త్రీయ వాద్య సంగీతము (ఎ.భ), 8-00 అరిస్టాటిల్ నాటిక రచన: కె. వీరరాజు 9-00 అం-వా, 9-15 కొండజాతులవారి నివాస ప్రసంగం 9-25 ఫిల్మ్ గీతాలు (భ), 9-45 సుభద్రా పరిణయం హరికథా కాలక్షేపం ముదపాక మల్లేశ్వరరావు భాగవతర్ 10-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇంగ్లీషే అధికారభాషగా ఉండాలి

బ్యాంక్ పనివారల సంఘ అభ్యర్థన

హైద్రాబాద్, జులై 19

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సంఘ కేంద్ర కమిటీ మొన్న సమావేశమై ఇంగ్లీషే అధికార భాషగా కొనసాగాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. హిందీని అధికార భాషగా మార్చడంలో తొందర పడరాదనే అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు.

ఐక్యతలేనిదే భారతదేశ స్వాతంత్ర్యం నిలవదు

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన పరీక్షార్థులకు శ్రీమతి లలితా సచార్ ఉద్బోధ

విజయవాడ, జులై 18

ది 13-7-59 నాడు విజయవాడ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యమున జరిగిన మహాసభకు ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ సంఘ డైరెక్టరు శ్రీమతి జమునాబాయి అధ్యక్షత వహించిరి. కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయగారు 500 మంది పరీక్షార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు పంచిరి. మండలి కార్యదర్శి వేమూరి రాధాకృష్ణమూర్తి విజయవాడ పట్టణమున జరుగుచున్న హిందీ ప్రచార వివరములను తెలియచేసిరి. మహాసభకు అధ్యక్షత వహించవలసిన శ్రీమతి లలితా సచార్‌గారు ఆకస్మికముగా పెద్ద జబ్బు చేయుటచే హైద్రాబాదు నుండి రాజాలక తమ అధ్యక్షోపన్యాసమును ప్రత్యేక మనిషి ద్వారా పంపిరి. వారి ఉపన్యాసమును శ్రీమతి సుశీలా గంగ్యాలీ గారు చదివిరి. శ్రీమతి లలితా సచార్ గారు తమ ఉపన్యాసమునందు దేశ భాష ఆవశ్యకతను తెలిపి, మహాత్మాగాంధీజీ ప్రారంభించిన యీ ఉద్యమం ఫలించి పుష్పించినందులకు సంతోషం వెలిబుచ్చుచు యింకను ఎక్కువ విరివిగా పని చేయవలసియున్నదని, తద్వారా భారతావని ఐక్యతను నిలుపవలెనని, ఐక్యతలేనిదే భారతదేశ స్వాతంత్ర్యం నిలవజాలదని ఉద్బోధించుచు, హిందీ పరీక్షలయందు ఉత్తీర్ణులైన వందలాది పరీక్షార్థులను ఆశీర్వదించిరి.

సభాధ్యక్షులు శ్రీమతి జమునా బాయిగారు మహిళా ఉద్యమమును గురించి. నేడు ఆంధ్ర ప్రదేశ్‌లోని మహిళా జగత్తులో కనబడుచున్న జాగృతి, విద్యావిపానను గురించి వివరించి, హిందీ భాషాధ్యయనమేగాక, హిందీ ప్రచారమునందుకూడా స్త్రీలు ఆంధ్రప్రదేశమున విరివిగా పాల్గొనుచున్నందులకు సంతోషము ప్రకటించిరి తదుపరి కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయ హిందీ ప్రచారావశ్యకతను గురించి మాట్లాడి, విజయవాడ హిందీ ప్రేమీ మండలి వారి కృషిని ప్రశంసించుచూ, పరీక్షలయందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపించిరి. గత ఫిబ్రవరి మాసమున జరిగిన మధ్యమ పరీక్షలో ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద సర్వ ద్వితీయలుగా నెగ్గిన శ్రీమతి మిద్దే ఇందిర, సర్వ తృతీయలుగా వచ్చిన అట్లూరి రజాసు లక్ష్మికి దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర శాఖవారు పంపిన ప్రత్యేక బహుమతుల నొసంగిరి.

శ్రీ శాకరపర్తి శాపన్నారాయణ గారి ధన్యవాదములతో సభ ఆయిప్రముగా ముగిసెను.

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవము

సర్వప్రథములుగా ఉత్తీర్ణులైన వారికి బహుమతులు

హైద్రాబాద్, జులై 18

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర వారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష పరీక్షలలో హైదరాబాదు, సికిందరాబాదు కేంద్రముల నుండి సర్వప్రథములుగా ఉత్తీర్ణులైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్లానింగు శాఖా మాత్యులు గౌ॥ శ్రీ వి.వి. రాజుగారు బహుమతుల నొసంగుదురు. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి యోగ్యతాపత్రములు గూడ ఒసంగబడును. ఈ కార్యక్రమము హైదరాబాదు, సికిందరాబాదు హిందీ ప్రేమీ మండలుల యాజమాన్యమున జులై 19 శనివారం సాయంత్రం ఆరు గంటలకు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం, తిలక్ రోడ్ సుల్తాన్‌బజారులో జరుగును. దక్షిణ భారత హిందీ ప్రచారసభ- ఆంధ్ర కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారు అధ్యక్షతవహింతురు.

సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులైన వారు:- రాష్ట్ర భాష: పి, వెంకటకామేశ్వరి హైదరాబాదు, కె. ఝాన్సీ హైదరాబాదు, యన్. సి. రత్న హైదరాబాదు, మీర్జా మెహదీ అలీబేగ్ సికిందరాబాదు. మధ్యమ: యు. వాసుదేవమూర్తి హైదరాబాదు, జి, రాఘవప్రసాద్‌లాల్ సికిందరాబాదు, ప్రాథమిక కె. ప్రభాకరరావు హైదరాబాదు, ఏ. సాయికుమారి సికిందరాబాదు.

జులై 21 వ తేదీన ప్రదర్శనలు

అమెరికా వైఖరికి నిరసనగా జరపాలని సోషలిస్టుల నిర్ణయం

హైద్రాబాద్, జులై 19

జులై 21వ తేదీన దేశంలోని పార్టీ యూనిట్లన్నీ లెబనాన్‌లో అమెరికా జోక్యాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరపాలని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు మధులిమాయె విజ్ఞప్తి చేశారు.

అమెరికన్లు అన్ని పానీయాలకంటే తేనీరు ఎక్కువ సేవిస్తారు

టి త్రాగటంలో ఇండియా తరువాత అమెరికాదే

అగ్రతాంబూలం

న్యూయార్క్, జులై 19

అమెరికన్లు సంవత్సరానికి 2,000 కోట్లకప్పులటీ త్రాగుతారు. ఈ లెక్కను తేనీరు సేవించటలో ఈ దేశం ప్రపంచములో వాల్గవదిగా వస్తుంది. ఈ వ్యసనంలో అగ్రతాంబూలం వైనాది. ద్వితీయస్థానం బ్రిటన్‌ది భారతదేశం మూడవదిగా వస్తుంది

అమెరికన్ పితామహులు టీ సేవించటాన్ని వ్యయపూరిత వ్యసనంకింద లెక్కకట్టేవారు ఒకప్పుడిది పెద్దయుద్ధాలకుగూడా కారణమయిందని వారు భావించారు. అయితే ఇప్పుడు అమెరికా సాలీనా 10 కోట్ల పౌనులతేయాకును వినిమయం చేస్తున్నది.

తేయాకు అమెరికాలో పండదు 1890—1915 సంవత్సరాలమధ్య దీన్ని పండించడానికి ప్రయత్నాలు జరిగినవిగాని ఇతర దేశాల నుంచి దిగుమతి అయ్యే మేలురకం సరుకుతో ఇది పోటీకి నిలువలేకపోయింది. తత్కారణంగా టీ వృత్తాంతం- దాని చరిత్ర, అది ఎట్లా ఉత్పత్తి అయ్యేది- అమెరికన్లకు అంతగా తెలియదు. అయితే దాదాపు ప్రపంచమంతటా ప్రజలకు ఉల్లాసాన్ని, ఆనందాన్నీ ఇస్తున్న ఈ సుప్రసిద్ధ పానీయం తయారయ్యే ఎండిన నల్లటి చిన్నఆకు మాత్రం అమెరికన్లకు బాగా తెలుసు.

గత సంవత్సరం అమెరికా 5,06,14,818 డాలర్ల విలువగల 10,22 28 878 పౌన్లే తేయాకు దిగుమతి చేసుకున్నది. ఈ మొత్తంలో దాదాపు మూడు వంతులు ఇండియా, పాకిస్తాన్, సింహళ దేశాలనుంచి ఎగుమతి అయింది. సింహళం నుంచి 2,26,59,572 డాలర్లకు 4,60,45,846 పౌన్లు, ఇండియానుంచి 1,49,87,484 డాలర్లకు 2,69,78,258 పౌన్లు, పాకిస్తాన్ నుంచి 1.12,831 డాలర్లకు 2,30,986 పౌన్లు తేయాకును అమెరికా క్రయం చేసింది.

ఇతర దేశాల్లోవలెనే అమెరికాలో కూడా తేనీరు పలు రకాలుగా సేవిస్తారు. 90 శాతం దాకా ఎక్కువగా సాయంకాలపు భోజనంతోపాటు పానీయంగా పుచ్చుకొంటారు. ఆటగా క్రికెట్, ఫుట్‌బాల్, బేస్‌బాల్, బాస్కెట్ బాల్, ముష్టి యుద్ధం (బాక్సింగ్) వంటి క్రీడా సమయాల్లో ఆటకు ముందుగానూ, విరామ సమయాల్లోనూ టీ త్రాగటం పరిపాటి. ఇంగ్లండులో మాదిరిగా ఇది సాయం సమయపు సరదా పానీయంగా అమెరికాలో గణతికెక్కలేదు. ఈసమయాలలో అమెరికన్లకు "చల్లని పానీయాలు" సువాసన సోడా నీరు సేవించటం అలవాటు.

దారుష్షఫా నియోజక వర్గం

స్వతంత్ర అభ్యర్థికి ఓటు చేయాలని ఒక విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 18

హైద్రాబాదునగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కె. ఎల్ మహేందర్ శాస్త్రి దారుష్షఫా ప్రజలకు ఒకవిజ్ఞప్తి చేస్తూ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క ఈ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ నివాస్‌కు ఓటుచేయవలసినదిగా కోరారు. మిర్జాబాబర్ బేగ్ అను కార్పొరేటర్ మృతివల్ల ఈ స్థానానికి ఖాళీ ఏర్పడినది.

మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారంలోఉన్న కాంగ్రెస్ పార్టీ పౌర సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్నదని ప్రజలపై పన్నులభారాన్ని పెంచుతున్నదని కార్పొరేషన్ పరిపాలనలో అవినీతి పెరిగి పోతున్నదని వీరు ఆరోపించారు.

మున్సిపల్ కార్మికులకు నగర భత్యం

ఇవ్వనిచో ఆగస్టులో జనరల్ సమ్మె

హైద్రాబాద్, జులై 18

మున్సిపల్ మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి టి గోవిందసింగ్ ఒకప్రకటనలో హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నెలాఖరులో 1958 జనవరి మొదటితేదీ నుండి లెక్కకట్టి నగరభత్యము రు. 8 ను మున్సిపల్ పనివారలకు ఇవ్వకపోయినచో మజ్దూర్ సంఘం, ఐ. ఎన్. టి. యు.సి. ఎ. పి టి. యు. సి. లకు అనుబంధంగా కల హైద్రాబాద్ మున్సిపల్ కార్మికుల సంఘాలు కలసి ఆగస్టు నెలలో జనరల్ స్ట్రయికుకు దిగగలవని హెచ్చరిస్తున్నారు. కార్పొరేషన్ యొక్క 7 వేల మున్సిపల్ కార్మికులను ఈ సమ్మెకు సిద్ధంకండని కోరినారు.

"భారతదేశంలో పొగాకు పంట"

వ్యవసాయ మంత్రిత్వశాఖ కరపత్రం

న్యూఢిల్లీ, జులై 19

భారతదేశం సాలీనా 2 1/2 నుంచి 3 లక్షల టన్నుల పొగాకును ఉత్పత్తి చేస్తున్నది. ఉత్పత్తి అవుతున్న పొగాకు విలువ సుమారు 80 కోట్ల రూపాయలు ప్రపంచంలో పొగాకు ఉత్పత్తి దేశాలలో భారతదేశానికి మూడవస్థానం. భారతదేశ ఎగుమతి వాణిజ్యంలో పొగాకు అతి ముఖ్యమైనది. పొగాకు ఎగుమతివల్ల భారతదేశం సాలీనా 12 కోట్ల రూపాయల విలువగల విదేశ ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నది.

భారతదేశంలో పొగాకు పండే రాష్ట్రాలలో ఆంధ్ర, బొంబాయి రాష్ట్రాలు ముఖ్యమైనవి. ఈ రెండు రాష్ట్రాలలోను దాదా 8 లక్షల ఎకరాలలోను పొగాకు పండించబడుతున్నది. మద్రాసు, బీహారు, పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కూడా పొగాకు పంట వున్నది. వర్జీనియా పొగాకు సూటికి 97 వంతులు ఆంధ్రలోనే పండించబడుతున్నది. భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్సు అండ్ స్టాటిస్టిక్సు డైరెక్టరు కార్యాలయం 1951-56 వ సంవత్సరాలకు ప్రచురించిన "భారతదేశంలో పొగాకు పంట" అన్న కరపత్రంలో పొగాకు పంటకు సంబంధించిన వివరాలన్నీ ఉన్నవి.

యు. పి. శాసనసభ్యుని యింట దొంగతనం

అలహాబాదు, జులై 18

యు. పి. కాంగ్రెసు ఎం-ఎల్-ఏ- శ్రీ సుఖరాం భార్గియా యింటిలో గతరాత్రి దొంగలుపడి ఒక పిస్టల్, తూటాలు, రు. 3000 విలువైన ఆభరణాలు, డబ్బు అపహరించారు.

దొంగలు వీధిగుమ్మాన్ని పగలగొట్టి యింటిలో ప్రవేశించారట, పోలీసులు అనుమానంపై ఒకనిని అరెస్టు చేశారు.

అంతరిక్షయాన శాస్త్రంలో డాక్టరేట్

లాస్ ఏంజలెస్, జులై 19

అంతరిక్షయాన శాస్త్రంలో డా॥ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని డాక్టరు రాబర్టు బేకర్‌కు కాలిఫోర్నియా యూనివర్సిటీవలప్రసాదించింది. ఇట్లాంటి డిగ్రీలు ఇవ్వటం ఇదే తొలిసారి అని భావిస్తున్నారు. రాకెట్ విషయంలో ప్రపంచ ప్రామాణికుడని పేరుపొందిన డాక్టర్ శామ్యూల్ హెచ్. రిక్ అ యూనివర్సిటీలో 1939 నుంచి అంతరిక్షయానశాస్త్రం (స్పేస్ నావిగేషన్) బోధిస్తూ ఉన్నారు. మొట్టమొదట కక్షల (ఆర్బిట్స్) నిర్ణయ శాస్త్రంతో ఆ విద్యాబోధన ప్రారంభమయింది.

ప్రభుత్వ రంగంలోనే పెద్ద పరిశ్రమలు

వాంఛనీయమని వాణిజ్య, పరిశ్రమల మంత్రి వివరణ

బొంబాయి, జులై 19

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి నిన్న యిక్కడొక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలో ప్రాజక్టుల్ని అభివృద్ధి పరచడానికే తాను అనుకూలమన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఎక్కువ డబ్బు అవసరమైన పెద్ద ప్రాజక్టుల్ని ప్రభుత్వమే నెలకొల్పాలన్నారు. అయితే పరిశ్రమలలో డబ్బుపెట్టుబడి పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకువస్తేవారిని ప్రభుత్వంనిరోధించదు.

సికింద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్

నెం. 184/ ఎలక్షన్లు తేదీ: 1958 జూలై 17

ప్రకటన

1958 జూన్ 6 వ తేదీ ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెట్ నెం. 37 (పార్టు ఐ. పి. 1) లో ప్రకటించబడిన 1958 జూన్ 5 వ తేదీ గల లోకల్ ఎడ్ - నిస్ట్రేషన్ జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 1862 లో జారీచేయబడినట్టి ప్రకటనను రద్దుచేస్తూ, సికిందరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్‌లోని బన్సీలాల్‌పేట నియోజకవర్గంనుంచి, 1958 నవంబరు 25 వ తేదీన గాని లేక ఆ తేదీలోపునగాని ఒక కౌన్సిలర్‌ను ఎన్నుకోవలసినదిగా సదరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెట్ నెం. 48, తేదీ 1958 జూలై 17, (పార్టు I) లో ప్రకటింపబడిన జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 1694 ఎల్. ఓ. (తేదీ 1958 జూలై 17) లో ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఒక ప్రకటనను జారీచేశారు.

సదరు ఎన్నిక దృష్ట్యా, పైన చెప్పిన జి. ఓ. ఎమ్. ఎస్. నెం. 1694 ఎల్. ఓ. (తేదీ 1958 జూలై 17) లోని 2 వ పేరాగ్రాఫ్‌ను అనుసరించి, 1955 హైద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ల చట్టం (1956- హైద్రాబాద్ చట్టం II) యొక్క 33 వ సెక్షనుక్రింద, సదరుచట్టంలోని 42 వ సెక్షన్ ప్రకారం నామినేషన్ పత్రాలను స్వీకరించడం లేక తోసిపుచ్చడం విషయంలో రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాలకు వ్యతిరేకంగా అప్పీళ్ళు దాఖలు చేయబడిన సందర్భాలలో అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోడానికి ఆఖరు తేదీని అవసరమయితే, పోలింగ్ జరపడానికి తేదీని నిర్ణయించుటకు వేరొక ప్రకటనను జారీచేయవలసిన ఆవశ్యకతకలిగింది.

సదరుచట్టంలోని 33 వ సెక్షను క్రింద నేను ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నాను:

1. రిటర్నింగు ఆఫీసర్ నామినేషన్ పత్రాన్ని స్వీకరించడం, తోసిపుచ్చడం విషయంలో రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాలకు వ్యతిరేకంగా 1955 హైద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ యొక్క 42 వ సెక్షను క్రింద ఎక్కడెక్కడ అప్పీళ్ళు చేసుకొనబడినవో, అక్కడ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోడానికి ఆఖరుతేదీ- 1958 నవంబరు 8.

2. అవసరమైతే, పోలింగ్ జరిగే తేదీ- 1958 నవంబరు 17.

(సం) ఎమ్. ధర్మరాజ్ మాథుర్, కమిషనర్

మ్యునిసిపల్ కార్పొరేషన్- సికిందరాబాద్.

రమ్యమైన 2 వ వారము

ఫిలిమిస్థాన్‌వారి

* తుమ్‌సాథహీదేఖు *

తా॥ షమ్మికపూర్, అమిత, ప్రాణ్, బి. ఎమ్. వ్యాస్

సంగీతం: ఓ. పి. నయ్యర్

నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥

మినర్వా - సికింద్రాబాదు.

(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

11 వ సంయుక్త వారం

సాటిలేని మహత్తర వినోద చిత్రము.

పంచోలీవారి

ఫరిష్తా



తా॥ సొహరాబ్ మోడి- అశోక్‌కుమార్ - మీనాకుమారి, ముఠాద్ - అనితాగుహ (గెస్టుఆర్టిస్టు)

దిల్‌షాద్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు :- 3-0, 6-15, 9-30 గం॥

బుకింగ్ కొరకు:

మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్- 32 మొదటి మెయిన్‌రోడ్ గాంధినగర్, బెంగుళూరు. 9.

6 వ సంయుక్త వారము

జలరుహా వారి

రాజనందిని

తారాగణం: అంజలీదేవి, జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, గిరిజ, రాగిణి, ఎన్.టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల.

దీపక్ హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 2-15, 5-45, 9-30.

రాజేశ్వర్ సికిందరాబాద్. నేడు 3 ఆటలు. 2-30, 6-0, 9-30 గం॥

మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

మధ్యప్రాచ్య వ్యవహారాలలో పశ్చిమదేశాలజోక్యం

నిరసన తెలుపుతూ దేశవ్యాప్తంగా ప్రదర్శనలు జరపాలని ప్రజలకు రాజాజీ విజ్ఞప్తి

మద్రాసు, జులై 19

మధ్యప్రాచ్య దేశాల అంతర్గత వ్యవహారాలలో పశ్చిమ దేశాల జోక్యాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలు తమ అసమ్మతిని తెలపాలని శ్రీ మాన్ సి. రాజగోపాలచారి నిన్న పేర్కొన్నారు.

నిన్న సాయింత్రం ప్రజావ్యవహారాల కౌన్సిల్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆ ఉద్యమానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రాజాజీ పశ్చిమ దేశాలు మధ్యప్రాచ్య దేశాలనుండి తమ సైన్యాల్ని త్వరితగతిని ఉపసంహరించుకోవాలని కోరుతూ దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ప్రదర్శనలు, సభలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పరిస్థితిని మన ప్రభుత్వం, ప్రధాని చూస్తున్నారని ప్రజలు భావించి మిన్నకుండటం సమంజసం కాదని నెహ్రూ తగినపని చేయాలని నాసర్, టిటో ఎదురు చూస్తున్నారని రాజాజీ అన్నారు. అయితే మన ప్రభుత్వం ఎంతవరకు చేయగలదో నాసర్ టిటోలకు తెలియక పోవచ్చు. రాజాజీ యిలా అన్నారు:

మనం అమెరికానుండి పొందుతున్న సహాయ ప్రభావం నాకు తెలుసు. నాసర్, టిటో ఆ ప్రభావానికి లోబడక పోవచ్చు మనం ఆ సహాయాన్ని పొందాము. ప్రధాని నెహ్రూను దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలూ ఎక్కువ పట్టిడితో గెంటివేసేగాని ఆయన సత్వర చర్యను గైకొనక పోవచ్చును" నవ్వలు.)

పశ్చిమ ఆసియా దేశాల వ్యవహారాలలో పశ్చిమదేశాల జోక్యానికి నిరసన తెలపడానికి ఇండియా రెండు పనులు చేయాలని రాజాజీ భారత ప్రభుత్వానికి సూచించారు. అందొకటి కామన్వెల్తునుండి వైదొలగడం. రెండవది మనకు చాల కష్టమే అయినా అమెరికా సహాయ కార్యక్రమాన్ని రద్దు చేయడం

అమెరికా లెబనాన్‌లో జోక్యం కలిగించుకోవడం ద్వారా శిఖరాగ్ర సమావేశం జరగే అవకాశాల్ని నాశనం చేసిందని రాజాజీ అన్నారు ఈ దశలో ఐక్యరాజ్య సమితి జోక్యం కలిగించుకొని అమెరికా దళాలు ఉపసంహరించుకోబడేడట్లు చేసినా శిఖరాగ్ర సమావేశం యింతలో జరగదు ఈ సంఘటన అనంతరం నిజమైన శిఖరాగ్ర సమావేశం యింతలో జరగదు లెబనాన్ అమెరికా జోక్యం సూయజ్ వ్యవహారం కంటే తీవ్రమైనదని రాజాజీ అన్నారు.

నౌకలో ఓవర్ లోడు చేసినందుకు జరిమానా

ఎర్నాకులం, జులై 19

యస్. యన్. "బ్లాక్ గిథోరి" అనే గ్రీకు నౌక 7,600 టన్నుల ఫాస్ఫేట్లతో ఈజిప్టులోని శాఫాగా రేవు నుంచిజులై 11న కొచ్చిన్ రేవుకు వచ్చినది. ఇందులోకొంతసరుకు కొచ్చిన్‌లో దిగుమతిచేసి, మిగిలిన దానిని మద్రాసుకు చేర్చవలసివున్నది. ఈ నౌకలో వేయవలసిన సరుకు పరిమితికంటె ఎక్కువ మొత్తాన్ని ఎక్కించి ఓవర్ లోడ్ చేసినందుకు రేవు అధికారులు, ఎర్నాకులంలోని ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు ఎదుట కేసుపెట్టగా ఆయన విచారించి ఆనౌక యొక్క మాస్టరుకు 2000 రూపాయలు జరిమానా విధించారు.

విదేశాలకు ఇన్‌స్యూర్డు తపాలా సర్వీసు

న్యూఢిల్లీ, జులై 19

భారత తంతితపాలాశాఖ 1958 ఆగస్టు 1వ తేదీనుంచి ఆస్ట్రియా, బెల్జియం, జకోస్లావేకియా డెన్మార్కు, ఫ్రాన్సు, జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్, హాంగ్ కాంగ్, నార్వే, స్వీడన్, సిరియాలకు ఇన్‌స్యూర్డు తపాలా సర్వీసును ప్రవేశపెడుతుంది. ఈ ఇన్‌స్యూర్డు తపాలు విమానాలద్వారా రవాణా చేయబడుతుంది బ్రిటన్, మలయా, స్విట్జర్లాండు, జాంజిబార్, సింహళ దేశాలకు మాత్రమే యీ సర్వీసు ప్రవేశపెట్టబడింది.

.....

తూర్పుపాకిస్తాన్ నుండివచ్చిన నిర్వాసులకు ఋణాలు

న్యూఢిల్లీ, జులై 19

1958 ఏప్రిల్ మే నెలలలో పునరావాస ఆర్థిక సహాయ శాఖవారు నిర్వాసులకు వెరసి 4 65లక్షల రూపాయలు అప్పు మంజూరు చేశారు ఇందులో తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన నిర్వాసులకు 4 40 లక్షలు మంజూరు చేయబడింది.

ఇదికాక మరో 22వేలరూపాయలు అనుబంధఋణాలుగా మంజూరుచేయబడింది. 1958 మే మాసాంతం వరకు పునరావాస ఆర్థిక సహాయశాఖ వారు నిర్వాసులకు మొత్తం సుమారు 10 79 కోట్ల రూపాయలు ఋణంగా పంపకం చేశారు.

ఇందులో పశ్చిమ పాకిస్తాను నుండి వచ్చిన నిర్వాసులకు సుమారు 7.25 కోట్లు, తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన నిర్వాసులకు 3.54 కోట్లు పంపకము చేయబడింది.

బియ్యం బస్తాకు రు. 4 చొప్పున లాభాలు

వ్యాపారులు గత 10 రోజులుగా సంపాదిస్తున్నారట

తాడేపల్లిగూడెం, జులై 19

1955 నాటి నిత్యావసర వస్తువుల చట్ట నియమాలు, కంట్రాక్టుల్ని ఉల్లంఘించిన సందర్భాలు ధరలు పెరిగిన సందర్భంగా గత 10 రోజులుగాచాలా ఉన్నవి.

కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖస్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ టి ఇకృష్ణస్వామి మా విలేఖరితో ముచ్చటిస్తూ బియ్యపు నిల్వలు బయటకు రావడం లేదన్నారు.

మద్రాసు నగరంలోనివ్యాపారులు నిడదవోలులోకూడా బస్తా రు.36-25 చొప్పున గరిక సన్నాల బియ్యం కొంటున్నారు. నల్లార్లు రు. 37 గరిక సన్నాల ఉప్పుడు బియ్యం రు. 36-25 చొప్పున కోటికోడ్‌కు ఎగుమతి అవుతున్నవి.

అధికారులు కోరకుండా ఉండడానికై లైసెన్సు మిల్లర్లుతక్కువధరకంటేబియ్యం తయారు చేస్తున్నారని పరిశీలకులంటున్నారు.

ధాన్యం నిల్వలుచేసేవారినుండేఅధికారులు ఎందుకు నిల్వల్ని తీసుకొనరని వ్యాపారులు అడుగుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం గత జూన్ 25వ తేదిన ఆంధ్రప్రదేశ్ లైస్ ఉత్తర్వును జారీచేసింది, ఆఉత్తర్వు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాలకు విస్తరించబడింది

ఈకొత్త ఉత్తర్వులప్రకారం ఆహారశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె ఎస్, కృష్ణన్ ఈనాల్గు జిల్లాలలోని బియ్యం, ధాన్యాల్ని జప్తుచేసే అధికారాన్ని కలిగిఉన్నారు.

ఈఅధికారాలక్రింద వ్యాపారులు, మిల్లర్లు, కమీషన్ ఏజంట్ లేక సంస్థ నుండి ధాన్యంబియ్యంజప్తుచేయవచ్చు. అయితే కర్షకునియిందు పేర్కొనలేదు.

చాలా మంది కర్షకులదగ్గరఉన్న నిల్వల్ని తమకు కంట్రోలు ధరలో యిస్తే తాము అధికారుల అవసరాల్ని తీర్చగలమని మిల్లర్లు అంటున్నారు.

గత 10 రోజులలో కేరళకు బియ్యం అమ్మేవారు, మద్రాసు వ్యాపారులు బస్తాకు రు. 4 చొప్పున లాభంపొందినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

బియ్యపు జోన్ బయటకు సన్న బియ్యంను ఎగుమతిచేయడానికి అధికారులు అనుమతించగలరనీ, రవాణాలోఉన్నవి, వ్యాపారుల దగ్గర, గోదాములలోఉన్నవి నిల్వల్ని అధికారులు జప్తుచేయగలరని పదంతులు ఉన్నవి.

పట్టణపాంతసంక్షేమపథకాలకు పరిశీలనలు

న్యూఢిల్లీ, జులై 19

పట్టణ పాంతాలలో సంక్షేమ విస్తరణ పాజెక్టులను ప్రారంభించే పథకం క్రింద కేంద్రసాంఘికసంక్షేమ మండలి ఆట్టిప్రాజెక్టులను ప్రారంభించే నిమిత్తం 22 స్వచ్ఛంద సంస్థలకు విరాళాలను మంజూరుచేసింది. ఈ 22 ప్రాజెక్టులలో 7ప్రాజెక్టులుబొంబాయి రాష్ట్రానికి మంజూరుచేయబడ్డాయి. తక్కిన ప్రాజెక్టులు ఈవిధంగా పంపకం చేయబడ్డాయి. పశ్చిమబెంగాలు 1 ఉత్తరప్రదేశ్ 6. మద్రాసు 2 ఢిల్లీ 3 మైసూరు 2 ఒరిస్సా 1.

...

ఆర్యసమాజ స్థాపన

ఇచ్చోడ, జులై 19

18-7-58 నాడు ఇచ్చోడగ్రామము తాలూకా బోధ్‌లో ఉదయము 8 గంటలకు సంధ్యా మరియు యజ్ఞకార్యక్రమము జరిపిన తర్వాత ఆర్య సమాజము స్థాపనచేసి సమాజలధ్యక్షుడు మరియు తదితర సభ్యులను ఈ దిగువ చూపిన ప్రకారము ఎన్నుకోటం జరిగినది.

డాక్టర్ ప్రభాకర్‌రావు ప్రధాని దమ్మరెడ్డి ఉపప్రధాని. రామలింగం గౌడ్ మంత్రి, డాక్టర్ అనంత్‌లాల్ కోశాధికారి ఉపమంత్రి, కస్తూర్ లచ్చన్న కోశాధ్యక్షులు ఎ. నరసింగ్‌రెడ్డి పుస్తకాధ్యక్షులు సభ్యులు బాలాజీ భావేకర్‌జీ, యం మల్లేశంజీ, రాయగౌడ్‌జీ, వెంకట్‌రావుజీ, కాశినాథ్ సి. గోజి.

సోషలిస్టుపార్టీ చీలిపోనున్నదా?

1955 లో పి. ఎస్. పి. నుండి లోహియా విడిపోయినట్లు యిప్పుడూ కొందరు విడిపోవచ్చు

హైద్రాబాద్, జులై 19

దక్షిణ దేశంలోని సోషలిస్టు పార్టీలో ప్రముఖ సభ్యుడు శ్రీ గోములూరి గోవిందరెడ్డి, ఎం. పి. ని పార్టీనుండి బహిష్కరించడం వలన మూడేండ్ల క్రితం రామమనోహర్ లోహియా నెలకొల్పిన సోషలిస్టుపార్టీలో చీలికలు ఏర్పడగలవని తెలుస్తున్నది. 1956 లో మధులిమాయెపై ప్రజా సోషలిస్టుపార్టీ క్రమశిక్షణ చర్యగైకొన్నప్పుడులోహియా వర్గం విడిపోయినట్లే యిప్పుడూ పార్టీనుండి కొందరు విడిపోతారనుకొంటున్నారు

ఆంధ్ర. మైసూరు రాష్ట్ర కమిటీలు శ్రీ గోవిందరెడ్డిని బలపరుస్తూ పార్టీలోని లోహియావర్గం పక్షపాతంతో ఆయనపై చర్యతీసుకొన్నదని పేర్కొన్నవి.

రాజ్య సభ సభ్యత్వము నుండి శ్రీ రెడ్డి రాజీనామాయివ్వకుంటే ఆరేండ్ల పాటు అతనిని పార్టీనుండి తొలగించాలని పార్టీ కేంద్ర కమీషన్ సిఫార్సు చేసింది. ఆయన గత జనరల్ ఎన్నికలలో ఓడిపోయి కూడ పార్టీనియమావళిని ఉల్లంఘించి రాజ్యసభకు పోటీ చేసినట్లు కమీషన్ ఆరోపించినది.

1955 లో పి. ఎస్. పి. లో హియాకు ఏమి చేసిందో లోహియా నాయకత్వం యిప్పుడు తనకదే చేసిందని శ్రీ గోవిందరెడ్డి నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

తనను తొలగించరాదని జాతీయ మహాసభకు తాను విజ్ఞప్తిచేస్తానని శ్రీ రెడ్డి అన్నారు.

ఓడిపోయిన అభ్యర్థి ఎగువసభ ఎన్నికల్లో పోటీ చేయరాదని పార్టీ నియమావళిలో ఎక్కడా లేదని ఆయన అన్నారు.

శ్రీ గోపాం నారాయణ సర్సేనా, పాల్ కన్నిన్‌పై కూడ కంట్రోలుకమీషన్ అక్రమంగా క్రమశిక్షణచర్య గైకొన్నదని ఆయనన్నారు.

"లోహియా నాయకత్వంలోనున్న వర్గంతో నేను భిన్నించిన కారణంగా కంట్రోలు కమీషన్ నాపై చర్య గైకొన్నది" అని ఆయనన్నారు.

(యు. పి. ఐ)

.....

సోషలిస్టుపార్టీ సభ్యుల మధ్య కొట్లాట

ఆదిలాబాద్, జులై 18

ఒకసోషలిస్టు యింటినుండి ఆపార్టీ పతాకాన్ని తొలగించడంపైసోషలిస్టు పార్టీ (లోహియా)సభ్యులమధ్యకొట్లాట జరిగింది.

జులై 11 వ తేదీ రాత్రి ఎవరో గంగారాంఅనేవాని పశువుల పాకపైకల సోషలిస్టుపార్టీ జండాను తొలగించారట.ఆమరునాడు సోషలిస్టులు ఆవిషయమై దర్యాప్తు ప్రారంభించారు. ఈలోగా శ్రీగోపిడి గంగారెడ్డి, ఎం. ఎల్.ఏ (సో) ఆగ్రామానికి వచ్చారు. ఆతరువాత 300 మంది సోషలిస్టులు ఊరేగింపుతీశారు.

ఊరేగింపులోనున్నవారికి సోషలిస్టుపార్టీ సభ్యులకూ మధ్య కొట్లాట జరిగింది. సోషలిస్టు ఎం ఎల్.ఏ.పంపిన టెలిగ్రాంపై చాలామంది పోలీసులు అక్కడికివచ్చి శాంతిని నెలకొల్పారు.

లెబనాన్‌లోని అమెరికన్ దురాక్రమణ

ఐక్యరాజ్యసమితి అణిచివేయాలని సోవియట్ ఉద్ఘాటన

న్యూయార్క్, జులై 19

లెబనాన్‌లోని పరిస్థితిపైన చర్చలు జరుపాలన్న ఉద్దేశ్యంతో అమెరికా ప్రతినిధివర్గం కోరిన కోర్కెననుసరించి జరుపబడిన భద్రతామండలి అత్యవసర సమావేశం 15 వతేదీ ఉదయంప్రారంభమయింది. ఇరాక్‌కు వ్యతిరేకంగా దురాక్రమణను జరిపేందుకూ మొత్తం మూర్పు అరబ్బుదేశాలలో జాతీయ విముక్తి ఉద్యమాలను అణిచివేసి, అక్కడ వలస పెత్తందారులస్థానాలను పునరుద్ధరించడానికి జరిగే సన్నాహాలకూ మొదటి మెట్టుఅని అందరూ అంగీకరిస్తున్నటువంటి అప్పుడే జరిగిపోయిన లెబనాన్‌లో అమెరికన్ సేనల ప్రవేశవిషయాన్ని మిత్రరాజ్యసమితి ముందు పెట్టడమే అమెరికన్ ప్రతినిధి వర్గం యొక్క ప్రస్తుత ఉద్దేశ్యము.

ఇరాక్ యొక్క నూతన విప్లవాత్మక ప్రభుత్వం ప్రస్తుతం మిత్రరాజ్య సమితిలోనూ, భద్రతాసంఘంలోనూ ఉన్న ఇరాకీ ప్రతినిధులనుండి అధికారాలను ఉపసంహరించుకొన్నదని వార్తలు వస్తున్నాయి కాబట్టి ఇరాకీ ప్రతినిధి యొక్క హోదాను పునః పరిశీలనగావించాలంటూ సోవియటు దేశ ప్రతినిధి సమావేశం ప్రారంభమయినప్పుడు కోరారు.

హామర్షెల్డు ఒప్పుకోలు

ఇరాకీ ప్రతినిధి స్థానంలో మరొక ప్రతినిధి నియమింపబడుతున్నట్లుతనకు ఒక ఉత్తరం వచ్చినమాట నిజమేనని మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ ఒప్పుకొన్నారు. కాని జోర్డాన్ రాజు ఇరాకీదేశ అధినేతగా కూడా ప్రకటించుకొన్నాడు కాబట్టి, ప్రస్తుత ఇరాకీ ప్రతినిధి యొక్క హోదానుగురించి పునః పరిశీలనగావించడానికి ఆ ఉత్తరాన్ని ఆధారంగా తీసుకొనడం సాధ్యంకాదన్న వింతవాదనను చేశారాయన

మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఇచ్చిన యీ "వివరణ"కు సోవియటు ప్రతినిధి ఆక్షేపణను తెలియజేశారు. భద్రతాసంఘంలోని ఇరాకీ ప్రతినిధి యొక్కఅధికారాలనుగురించి మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి చేసిన వాదనను నేను అంగీకరింపజాలనని ఆయన తెలియజేశారు భద్రతా సంఘంలోని ప్రస్తుత ఇరాకీ ప్రతినిధి నుండి అధికారాలు ఉపసంహరించుకొనబడ్డాయనీ, ఇరాక్ నూతన విప్లవాత్మక ప్రభుత్వ ప్రతినిధి అతని స్థానములో నియమింపబడ్డాడని లేఖవచ్చిందనీ ప్రధాన కార్యదర్శి ధ్రువపర్చిన విషయాన్ని నేను గుర్తిస్తున్నానని ఆయనఅన్నారు. కాబట్టి భద్రతా సంఘం నూతన ఇరాకీ ప్రభుత్వ ప్రతినిధి అధికారాన్నిగుర్తించడంఅవసరం

పాత ఇరాక్ ప్రతినిధి

పాత ఇరాక్ ప్రతినిధి యొక్క "అధికారా"లే గుర్తింపబడాలంటూ బ్రిటన్, పనామాల ప్రతినిధులు పట్టుపట్టారు. బ్రిటిష్ ప్రభుత్వం ఇరాక్ రాజు యొక్క ప్రభుత్వాన్ని, అది నియమించిన ప్రతినిధిని తప్ప మరెవ్వరినీ గుర్తింపలేదని బ్రిటిష్ ప్రతినిధి ఉక్సన్ అన్నారు. ఇరాక్‌లోని పరిస్థితి ఇంకా అయోమయంగా ఉన్నదనీ అందువల్ల ప్రస్తుత ఇరాక్ ప్రతినిధి యొక్క అధికారులను గురించి ఆలోచించనవసరం లేదనీ బ్రిటిష్ ప్రతినిధి అభిప్రాయపడ్డాడు.

సోవియట్ ప్రతినిధి దీనికి సమాధానంగా మాట్లాడుతూ, భద్రతా సంఘంలో సభ్యత్వంగల దేశాలు ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని గుర్తించాయా లేదా అన్న విషయానికీ, భద్రతా సంఘంలో తన ప్రతినిధిని నియమించడానికీ ఆ ప్రభుత్వానికిగల హక్కుకూ యెలాంటి సంబంధమూ లేదని తెలియజేశారు.

పూర్వపు ఇరాక్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అబ్బాస్ యొక్క అధికారం తొలగిపోయిందనీ, ఇప్పుడు భద్రతా సంఘంలో ఇరాక్‌కు ప్రాతినిధ్యం వహించడానికి అతనికి యెట్టి అధికారమూ లేదనీ సోవియట్ ప్రతినిధి అన్నారు

భద్రతా సంఘానికి అధ్యక్షత వహించిన కొలంబియా ప్రతినిధి అరాజో మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి యిచ్చిన "వివరణ"ను ఉటంకిస్తూ ఇరాక్ ప్రతినిధి అధికారాల విషయమై వచ్చిన చర్చను పూర్తిచేశారు. అందువల్ల భద్రతా సంఘం, మే 22 వ తేదీన లెబనాన్ ప్రభుత్వం ప్రవాసిన లేఖ ఆధారంగా నిర్దేశింపబడిన నేటి చర్చనీయాంశాన్ని ఆమోదించింది లెబనాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం కల్పించుకొంటున్నదనీ, ఆ పరిస్థితి ఇంకా కొనసాగినట్లయితే అంతర్జాతీయ శాంతి భద్రతలకు ప్రమాదం కలుదవచ్చుననీ లెబనాన్ ప్రభుత్వం ఆ లేఖలో ఫిర్యాదుచేసింది:

ఈ విషయంపై మొట్టమొదటగా అమెరికన్ ప్రతినిధి లాడ్జు మాట్లాడాడు. లెబనాన్ అంతరంగిక వ్యవహారాలల్లో ఐక్యఅరబ్బు రిపబ్లిక్ జోక్యం కల్పించుకొంటున్నదన్న నేరారోపణ ఆధార రహితమైనదంటూ మిత్ర రాజ్యసమితి పరిశీలకులజట్టు యొక్క మొట్టమొదటి నివేదికే తెలియజేసినప్పటికీ, లాడ్జు తిరిగి అదే నేరారోపణనుచేస్తూ లెబనాన్‌లో అమెరికా తన సేనలను దింపడాన్ని సమర్థించుకొనజూచాడు. లెబనాన్‌కు సైన్యాలను పంపిన సందర్భంలో ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటననే లాడ్జు తిరిగి వల్లించాడు.

అంతర్జాతీయ న్యాయ చట్టాన్ని కుచ్చితపు బుద్ధితో ఏకరువుపెడుతూ మధ్యప్రాచ్యంలో అమెరికా తన సేనలను దింపడంయొక్క ఉద్దేశ్యం లెబనాన్‌లోని పరిస్థితిని సుస్థిరం గావించడమేనని లాడ్జు అన్నాడు. ఇరాక్ ప్రజలకు వ్యతిరేకంగా అమెరికన్ సైన్యాల ఉపయోగాన్ని ముందుగానే సమర్థించుకొనే ఉద్దేశ్యంతో అతడు వెంటనే ఇరాక్‌లో జరిగినవిప్లవాత్మక తిరుగుబాటువల్ల "భద్రత"కు యేర్పడుతున్న "తీవ్ర ప్రమాదాన్ని"గురించి మాట్లాడడం ప్రారంభించాడు. ఏ విప్లవాత్మక ఉద్యమంగాని ఏ జాతీయ స్వాతంత్ర్యోద్యమంగాని అది ప్రచ్ఛన్నమైన దురాక్రమణే గా బట్టి ఐక్యకృషితో అణచివేయబడాలని లాడ్జు అన్నాడు.

అటు తర్వాత మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డు మాట్లాడుతూ ఐక్యఅరబ్బు రిపబ్లిక్‌తో లెబనాన్‌కుగల సరిహద్దుకు మిత్రరాజ్యసమితి పరిశీలకులజట్టును పంపడం విషయంలో భద్రతా సంఘం చేసిన తీర్మానం యెలా అమలు జరిగిందీ తెలియజేశారు.

లెబనీస్ ప్రతినిధి అజ్కూల్, అంతకుపూర్వమే ఐక్య అరబ్బు రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా చేయబడిన నేరారోపణను తిరిగి చేశాడు.

మధ్యప్రాచ్యానికి అమెరికా సేనలు పంపడాన్ని బ్రిటిష్ ప్రభుత్వం సంపూర్ణంగా ఆమోదిస్తున్నదని బ్రిటిష్ ప్రతినిధి డిక్సన్ అన్నాడు. లెబనాన్‌లోకి ఐక్య అరబ్బు రిపబ్లిక్ చొరుచొరని పోతున్నదన్న ఆధార రహితమైన నేరారోపణను మళ్ళీ చేశారు. పాశ్చాత్యదేశాల ఇతర ప్రతినిధులతో పాటే డిక్సన్, ఐక్య అరబ్బు రిపబ్లిక్ పరిహద్దుగుండా యెవ్వరూ చొరుచొరని "పోవడం లేదంటూ మిత్రరాజ్య సమితి పరిశీలకులు యిచ్చిన నివేదికను గురించి యేమీ పట్టించుకొనలేదు.

మధ్యప్రాచ్యంలో నానాటికీ వృద్ధిపొందుతున్న జాతీయ విముక్తి ఉద్యమం పట్ల భయాందోళనను ప్రకటిస్తూ డిక్సన్, ఆ ప్రాంతంలో ఏర్పడుతున్న 'అత్యంతప్రమాదకర'పరిస్థితిని అరికట్టవలసినదిగా మిత్రరాజ్యసమితిని కోరాడు.

అటుతర్వాత సోవియట్ ప్రతినిధి సోబోలేవ్ మాట్లాడాడు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించుకోడానికి పోరాడుతున్న లెబనానీ ప్రజలనే గాక ఇతర అరబ్బు దేశాల ప్రజలను గూడా లొంగదీయాలన్న ఉద్దేశంతో అమెరికా అరబ్బు దేశాలలో సైనికంగా జోక్యాన్ని కల్పించుకోడానికి నిశ్చయించుకొన్నదని సోబోలేవ్ అన్నారు. బలప్రయోగం అంతర్జాతీయ విధానంలో ఒక సాధనగా ఉపయోగింపబడరాదనే మిత్రరాజ్య సమితి చార్టర్‌ను యీ చర్య బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదనీ కూడా ఆయన అన్నారు.

మందుల తయారీ ప్రమాణాలు

న్యూఢిల్లీ, జులై 19

మందులపరిశ్రమ, మందులవ్యాపారాల యొక్క ప్రమాణాలను పెంపొందించవలసిన అవసరాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి.కె.వి. పిళ్లై మందుల సలహా సంఘం సమావేశంలో [illegible] డుతూ వెల్లడించారు.

(మొదటిపేజీ తరువాయి)

అమెరికారాయబారి రేమాండ్ అరబ్ రిపబ్లిక్ మంత్రి అలీసబ్రిని కలిసి అమెరికా హెచ్చరికను అందజేశాడు. అమెరికా సేనలపై ఐక్యఅరబ్ రిపబ్లిక్ దాడి చేస్తే ప్రమాద పరిస్థితులు ఏర్పడగలవని అందులో కలదట. నిన్న డెమాస్కస్‌లో నాసిర్ ప్రసంగం ఈహెచ్చరికకు జవాబువంటిదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

యములోనే ఇక్కడ లెబనాన్‌లో

25 వ తేదీ శుక్రవారం గొప్ప విడుదల.

స్త్రీ పురుషులను ఉత్తములుగా చేయునదేది?
ఉన్నతకుటుంబంలో జన్మించడమా లేక సర్వైన పెంపకమా?

రూప్‌కళాపిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితా పవార్, కృష్ణకాంత్, మహమద్, షీలావాజ్, రాధాకృష్ణ.

సంగీతం: దత్తారామ్. దర్శకత్వం: ఎస్. బెనర్జి. నిర్మాత: మహిపతిరాయ్ షా.

ఒకే సారి విడుదల.

ప్యాలెస్ - హైద్రాబాద్ & అజంతా - సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది, సోమవారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
మంగళ బుధ, గురు వారాల్లో ప్యాలెస్‌లో మాత్రం 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix)

శుక్ర, శని, ఆది సోమ వారాల్లో 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల)

నేడే చూడండి

రాష్ట్రపతి బహుమాన మందుకున్న తొలి తమిళ చిత్రాన్ని తెలుగులో సమర్పించు

జగ్గయ్య
కె.నాగేశ్వరరావు
కుటుంబరావు
బాలకృష్ణ
వై.వి.రావు
జానకి....గిరిజ
హేమలత...సీత
తదితరులు



MAV PICTURES SALEM

ఎం.ఎ.వి పిక్చర్స్...
ముందడుగు
తెలుగు.

దర్శకత్వం కృష్ణారావు . రచన ఆత్రేయ . సంగీతం మహాదేవన్
విడుదల రాజశ్రీ .... స్టూడియో రత్నా (సేలం)

BHARAT STUDIO

ఒకే పర్యాయము:
సాగర్ హైద్రాబాద్. & అలంకార్ సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 2-45, 6-15 మరియు 9 30 గం॥
రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.
(CIMA)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)